


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


వర్షంతో పాకిస్తాన్, న్యూజిలాండ్ మ్యాచ్ రద్దు




సంపుటి : 14 సంచిక : 54 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 22-02-2026 పేజీలు :12 వెల :03/-


# ఐదేళ్లలో దేశం నుంచి తరిమేస్తాం -కాంగ్రెస్ చేయలేదు: అమిత్ షా





అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా దేశం నుంచే తొలగిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నక్సలిజం నుంచి దేశం త్వరలోనే విముక్తి పొందుతుందని, అలాగే చొరబాటుదారుల ఏరివేత కూడా జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఐదేళ్లలో చొరబాటు దారులందరినీ దేశం నుంచి తరిమేస్తామని అన్నారు. శనివారం అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో షా ప్రసంగించారు చొరబాటు దారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదని, వారు మరో చోట స్థిరపడే అవకాశం ఉందని అమిత్ షా అన్నారు. వారిని మొత్తంగా దేశం నుంచి బయటకు తరిమేస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అక్రమ వలస దారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారని, కానీ కాంగ్రెస్ పార్టీ ఆ పని చేయబోదని స్పష్టం చేశారు. చొరబాటుదారులే కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంక్ అని, వారిని రక్షించాలనేదే హస్తం పార్టీ విధానమని విమర్శించారు.

# వావ్..ఫ్యూచర్ లీడర్స్ మీరే...!! ఏపీ సీఎం చంద్రహాసం



ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ‘ పిల్లల్ని కనండి. ఒకరు ఇద్దరు కాదు.. ఇంకా కనండి. ఎంత మందిని కంటే అంత పెద్ద రాష్టంగా ఏపీ ఎదుగుతుంది’ , అని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఏపీలో నవ దంపతులను కోరుతున్నారు. నిజమే.. ఒకప్పుడు ఒకరు లేదా ఇద్దరు నినాదముంటే.. గత మూడు దశాబ్ధాలుగా ఇంటికి ఒకరు చాలు అనే స్థితి ఏర్పడింది. తాజాగా చైనా సైతం తన జనాభా తగ్గుదలను తట్టుకోలేక పోతోంది. భవిష్యత్తు పై విజన్ ఉన్న సీఎం.. తాజాగా పిల్లల్ని కనమంటున్నారు. నాయకుల్ని కనమంటున్నారు. ఈ రోజు వినుకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల వార్డులో పర్యటించిన సీఎం ముఖంలో ఇదే భావం కనిపించింది. స్వచ్ఛాంఅధ్ర-స్వర్ణాంధ్ర పర్యటనలో పల్నాడు జిల్లా, వినుకొండలో పర్యటించారు. వినుకొండ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వెళ్లి రోగులతో కాసేపు మాట్లాడారు. ఆసుపత్రి కాన్పుల వార్డులో నాగేశ్వరి, నేత్రావతి అనే బాలింతల వద్దకు వెళ్లారు. వారికి జన్మించిన నవజాత శిశువులను ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడారు. తల్లీబిడ్డల ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ప్రవర్తనపై ఇద్దరు బాలింతలు, వారి సహాయకుల్ని అడిగి తెలుసుకున్నారు.

# నేడు బ్రెజిల్ అధ్యక్షుడు భారత్ పర్యటన



**న్యూఢిల్లీ :** భారత పర్యటన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా శనివారం దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. నేడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీ, బ్రెజిల్ అధ్యక్షుడు సమావేశమయ్యారు. వీరిద్దరూ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించుకుని.. మూడు ఎంఓఇలు కుదుర్చుకుని సంయుక్తంగా ప్రకటన చేశారు. భవిష్యత్తు కోసం డిజిటల్ భాగస్వామ్యంపైన, అరుదైన భూమి, ఖనిజాలు, ఉక్కు సరఫరా గొలుసులో మైనింగ్ రంగంలో సహకారం కోసం మూడు ఎంఓయులు కుదుర్చుకున్నట్లు ప్రకటించారు.

# ముగియని ‘జీ’ కష్టాలు





నిధుల మళ్లింపునపై సెబీ నోటీసులు

ముంబయి : మీడియా దిగ్గజం జీ ఎంటర్‌టైన్‌మెంట్ కష్టాలు ముదురుతున్నాయి. నిధుల మళ్లింపు ఆరోపణలు, పాలనాపరమైన లోపాలు, విఫలమైన విలీనాలతో సతమతమవుతున్న జీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ తాజాగా షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గతంలో సోనీతో జరగాల్సిన కీలక ఒప్పందం కుప్పకూలడానికి ప్రధాన కారణమైన ఈ ఆర్ధిక అవకతవకల అంశాన్ని సెబీ మళ్ళీ తవ్వి తీయడం సంస్థకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. కేవలం సంస్థకే కాకుండా.. కీలక బాధ్యతల్లో ఉన్న ఛైర్మన్, సిఇఒలకు సైతం సెబీ నోటీసులు జారీ చేసింది. అంతర్గత ఆర్ధిక లావాదేవీలపై సెబీ గత కొన్నేళ్లుగా సాగిస్తున్న సుదీర్ఘ విచారణలో భాగంగా ఈ నోటీసులను జీ ధృవీకరించింది. ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న ఈ మీడియా దిగ్గజం అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఏళ్ల తరబడి సాగుతున్న ఈ విచారణలు..


ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న ఈ మీడియా దిగ్గజం అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఏళ్ల తరబడి సాగుతున్న ఈ విచారణలు.


# మారని ట్రంప్ తీరు -టారిఫ్‌ల విధింపు

## ప్రపంచ దేశాలపై 15% టారిఫ్‌ల విధింపు



తక్షణమే అమలులోకి టారిఫ్‌లు చెల్లవంటూ అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ వైఖరిలో మార్పు రాలేదు. ఆ తీర్పు వెలువడిన 24 గంటల్లో ప్రపంచ దేశాలపై ఈ మేరకు శనివారం తన సొంత సామాజిక వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన చేసిన పోస్టు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కొన్ని గంటల్లోనే శు క్రవారం ప్రపంచదేశాలపై 10శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించారు. తాజాగా శనివారం వాటికి మరో ఐదు శాతం కలుపుతున్నట్లు, మొత్తం 15 శాతానికి టారిఫ్‌లు చేరుస్తున్నట్లు ఆయన పోస్టు చేశారు.ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును క్షుణంగా పరిశీలించిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్ లోనూ చట్టబద్ధమైన టారిఫ్‌లను ప్రపంచదేశాలపై విధిస్తామని పేర్కొన్నారు.

# త్వరలో విద్యార్థులకు ఎఐ శిక్షణ

**చెత్త సేకరణకు మండలానికో స్వచ్ఛ రథం**

**మార్చి నాటికి డోర్ టు డోర్ చెత్త కలెక్షన్**

**ఉద్దేశపూర్వకంగానే హెరిటేజ్‌పై ఆరోపణలు**

**వినుకొండలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు**



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన కల్పించేందుకు ఓపెన్ ఎయిర్ ఇంటర్‌ఫేస్ (ఒఎఐ) ట్యూటర్ ద్వారా విద్యార్థులకు త్వరలో శిక్షణ ఇప్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.టెక్నాలజీలో పెను మార్పులు వస్తున్నాయని, వాటిని ప్రజల కందించే పౌరసేవల్లో వినియోగించడంలో రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పల్నాడు జిల్లా వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల సేకరణ కోసం నిర్దేశించిన స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

# భవిష్యత్ సోషలిజానిదే

**టెక్నాలజీ కూడా కమ్యూనిస్టు ఉద్యమ పురోగతికి ఊతం**

**35 ఏళ్లలో సరళీకరణ విధానాలు విఫలం**

**రెడ్‌బుక్స్ డే సభలో వామపక్ష నేతలు**



దేశ భవిష్యత్ సోషలిజానిదేనని, ప్రపంచవ్యాప్తంగానూ సోషలిజంపై యువతకు ఆసక్తి పెరిగిందని, ఇంటర్నెట్ సెర్చింగ్‌లోనూ అత్యధికంగా ఇదే అంశం ఉందని వామపక్ష పార్టీల నేతలు అన్నారు. రెడ్‌బుక్స్‌డే సందర్భంగా శనివారం సాయంత్రం లెనిన్ సెంటర్లో లెనిన్ రచించిన ‘సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ అత్యున్నత దశ’ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు సాహిత్యం, సోషలిస్టు భావాలపట్ల ఆసక్తి పెరుగుతోందని అన్నారు. గడిచిన 35 ఏళ్లలో సరళీకరణ విధానాలు వైఫల్యం చెందాయని, పెట్టుబడిదారీ వ్యవస్థ దెబ్బతిందని పేర్కొన్నారు. సామ్రాజ్యవాదం అత్యున్నత దశకు చేరుకున్న తరుణంలో యువత ఆలోచనలు సోషలిజంవైపు మళ్లాయని తెలిపారు. కమ్యూనిజం ఎక్కడా అని ప్రశ్నించేవారికి కాలం చెల్లేరోజు దగ్గర్లోనే ఉందన్నారు.

# వైసీపీ నేత భూ మేత

అనకాపల్లి జిల్లాకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఒకరు ఆనందపురం మండలంలో ప్రభుత్వ భూముల కబ్జాకు తెగబడ్డారు. మాజీ ఎమ్మెల్యే బరితెగింపు. అనకాపల్లి జిల్లాకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఒకరు ఆనందపురం మండలంలో ప్రభుత్వ భూముల కబ్జాకు తెగబడ్డారు. కొండలను తొలిచి, గెడ్డలను పూడ్చి తమ భూములకు దర్జాగా రహదారి నిర్మించుకున్నారు. అడ్డుకోవలసిన రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు.విశాఖ జిల్లా ఆనందపురం మండలంలోని ఒక సర్పంచ్ (వైసీపీ) నాలుగు కొండల నడుమ గల కుసులువాడ పంచాయతీ ఇచ్ఛాపురం గ్రామంలో గిరిజనులను అదిరించి, బెదిరించి కొన్నేళ్ల క్రితం వారి భూములను (సుమారు 15 ఎకరాలు) కొనుగోలు చేశారు. ఆ చుట్టుపక్కల గల ప్రభుత్వ భూములను, గెడ్డలను కూడా కలిపేసుకున్నానే ఆరోపణలు ఉన్నాయి.

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లు పంపిణి



**నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 21 (పల్లె వెలుగు):**



నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో టీబీ పేషెంట్లకు న్యూట్రిషనల్ కిట్లను పంపిణీ చేసినట్లు డాక్టర్ నెరవాటి అరుణకుమారి డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ నీ క్షయ మిత్ర టిబి పేషెంట్లకు ఉచితంగా పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహారాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.శనివారం నంద్యాల పట్టణంలోని నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాగు పోరంబోకు స్థలంపై చాబోలు గ్రామ పరిధిలో వివాదం



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల జిల్లాలో రెవెన్యూ అధికారులు వర్సెస్ మైనార్టీ నాయకులు. రంజాన్ ప్రార్థనల కోసం తాత్కాలిక షెడ్ ఏర్పాటు చాబోలు వివాదానికి కేంద్రబిందువుగా మారింది. “ముస్లిం మత పెద్దలురంజాన్ పూర్తయ్యాక తొలగిస్తాం” అంటున్నారు. “ప్రభుత్వ భూమిలో ప్రార్థన షెడ్డు నిర్మాణం అనుమతించం” అంటూ రెవెన్యూ అధికారులు ఏంటి చెప్పారు. ప్రార్థన షెడ్ తొలగింపునకు రెవిన్యూ అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. ప్రార్థన షెడ్డు తొలగిస్తూ ఉండడంతో ముస్లిం మైనార్టీ నాయకులు ఆ ప్రాంతానికి భారీగా చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం గా ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు భారీ పోలీస్ బందోబస్తు మోహరించారు. ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం గ్రామంలో టెన్షన్ వాతావరణం ఏర్పడింది. ఉన్నతాధికారుల జోక్యంతో పరిష్కారం సాధ్యమా.. రంజాన్ ముగిసే వరకు గడువు ఇస్తారా.. లేక తక్షణ చర్యలేనా.

# ప్రార్థన షెడ్డు విషయములో నంద్యాల రూరల్ తాసిల్దార్ ఘాటు హెచ్చరిక

**వాగు పోరంబోకులో మసీదు షెడ్‌పై చర్యలు ఖాయం.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల మండలం చాబోలు గ్రామ పరిధిలో వాగు పోరంబోకు భూమిపై నెలకొన్న వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ వ్యవహారంపై నంద్యాల రూరల్ తాసిల్దార్ శ్రీవాణి స్పష్టమైన ప్రకటన చేశారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 28లో మొత్తం 4 ఎకరాలు 18 సెంట్లు వాగు పోరంబోకు భూమి ఉందని,అందులో సుమారు రెండు ఎకరాల్లో అనధికారికంగా ముస్లిం మైనార్టీ నాయకులు మసీదు ఏర్పాటు చేసేందుకు షెడ్డు నిర్మించిన విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే మైనర్ ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించినట్లు వెల్లడించారు. అలాగే,అనధికారంగా షెడ్డు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తిచేసి,పోలీసుల సమక్షంలో వాగు పోరంబోకులో ఏర్పాటుచేసిన షెడ్డును కూల్చివేయడం ఖాయం అని తాసిల్దార్ ఘాటుగా హెచ్చరించారు. తాసిల్దార్ మాట్లాడుతూడ“వాగు పోరంబోకు భూమి ప్రభుత్వ ఆస్తి..ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అన్నారు. మతపరమైన అంశంగా కాకుండా,ఇది పూర్తిగా భూసంరక్షణకు సంబంధించిన విషయం” అని స్పష్టం చేశారు...పరిస్థితి ఉద్రిక్తం.గ్రామంలో ఈ పరిణామాలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒకవైపు మైనార్టీ నాయకులు ప్రార్థనల కోసం తాత్కాలికంగా షెడ్డు ఏర్పాటు చేశామని చెబుతుండగా,మరోవైపు రెవెన్యూ అధికారులు ఇది స్పష్టమైన ఆక్రమణేనని అంటున్నారు.పోలీసు బందోబస్తు. అనుకోని ఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు అప్రమత్తమయ్యారు. అవసరమైతే అదనపు బలగాలు మోహరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ..తదుపరి చర్యలు. భూసర్వే తిరిగి నిర్వహించే అవకాశాలు. మైనర్ ఇరిగేషన్ శాఖ నివేదిక ఆధారంగా తుది నిర్ణయం. ఆక్రమణదారులపై చట్టపరమైన కేసులు నమోదు చేసే అవకాశం. ప్రభుత్వ భూముల విషయంలో రాజీ లేదని,చట్టమే పరమావధి అని అధికారులు స్పష్టం చేయడంతో చాబోలు గ్రామంలో పరిస్థితులు ఎలా మలుపుతిరుగుతాయో వేచి చూడాలి.

# శ్రీనివాస సెంటర్ నుండి సంజీవ నగర్ సర్కిల్ వరకు రోడ్డు పనులతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రోడ్డు నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ సమస్య ఎదురుఅవుతుందని తెలిసిన ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం మరియు అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఎస్డిపిఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ తెలిపారు. పోలీసు వారు ప్రజల నుండి చలాన్లు వసూలు చేసే శ్రద్ధ ట్రాఫిక్ సమస్య మీద కూడా పెడితే బాగుంటుందని తెలిపారు. అధికారులు. వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి ఎస్ డి పి ఐ డిమాండ్. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్ నుండి సంజీవ నగర్ సర్కిల్ వరకు కొనసాగుతున్న నూతన రహదారి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు లేకుండా పనులు చేపట్టడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు అత్యవసర సేవలకు వెళ్లే వాహనాలు తీవ్రంగా నిలిచిపోతున్నాయి అని తెలుపుతూ సంజీవ్ నగర్ గేట్ నుండి శ్రీనివాస్ సెంట్రల్ వరకు వన్ వే చేసిశ్రీనివాస సెంటర్ నుండి సంజీవ్ నగర్ గేట్ కి వెళ్లే వాహనాలను పద్మావతి నగర వైపు మళ్లిస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ఇది కూడా



తెలియకుండా అధికారులు నిద్రపోతున్నారా అని వ్యాఖ్యానించారు. ఎస్ బి పి ఐ నంద్యాల అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మజీద్ ఖాన్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ట్రాఫిక్‌ను మళ్లించేందుకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించి, ప్రత్యామ్నాయ రహదారులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఎస్ బి పి ఐ నంద్యాల అసెంబ్లీ నాయకులు కరీముల్లా మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసు వారు ముక్కు పిండి ఫైన్లు వసూలు చేసే శ్రద్ధ ప్రజలకు ఇబ్బంది కలిగించే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో కూడా చూపాలని కోరారు.పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారు. ట్రాఫిక్ పోలీస్





స్టేషన్ వద్ద ట్రాఫిక్ అంతరాయం కలిగితే అక్కడికక్కడే ఎస్ డి పి ఐ నాయకులు, కార్యకర్తలు వాహనాలను దిశా నిర్దేశం చేసి ట్రాఫిక్ ను క్లియర్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుల్తాన్ , రిజ్వానాలం మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్జించిన రోడ్ రోలర్ -వందలాది మోడిఫైడ్ సైలెన్సర్లు ధ్వంసం







**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో బహిరంగ ధ్వంసం**

**శబ్ద కాలుష్యం చేస్తే వాహనాలు సీజ్ - ఎస్పీ హెచ్చరిక**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలో మితిమీరిన శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనదారులపై కర్నూలు పోలీసులు ఉక్కుపాదం మోపారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్‌లకు అమర్చిన 100 మోడిఫైడ్ సైలెన్సర్లు, ఆటోలకు బిగించిన 500 హారన్లను శనివారం జిల్లా పోలీసు కార్యాలయం (కొండారెడ్డి బురుజు) వద్ద జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రోడ్ రోలర్‌తో తొక్కించి బహిరంగంగా ధ్వంసం చేయించారు. స్పెషల్ డ్రైవ్‌లో భారీగా సీజ్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో అధిక శబ్దం చేస్తూ బైక్‌లు నడుపుతున్నారని, దీనివల్ల వృద్ధులు, చిన్నారులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో గత నెల రోజులుగా కర్నూలు సబ్ డివిజన్ మరియు ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో వీటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం అనుమతి లేని మార్పులు చేస్తే భారీ జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ పోలీసులకు దాతల సహకారం. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పలు సంస్థలు సామాజిక బాధ్యతతో సహకారం అందిస్తున్నాయని ఎస్పీ కొనియాడారు. సీఎస్ఆర్ నిధుల కింద కిమ్స్ హాస్పిటల్, గోల్డ్ షాప్ ప్రభాకర్, డిఈ ఫణీ కుమార్ తదితర దాతలు ఒక డిజిటల్ ఎల్ ఈ డి డిస్ ప్లే బోర్డు, 66 సోలార్ రెడ్ బ్లింకింగ్ స్టడ్స్, 4 అధునాతన మూవబుల్ బారికేడ్లను ట్రాఫిక్



పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఎస్పీ జ్ఞాపికలతో సత్కరించారు. రాత్రి వేళల్లో రోడ్లు స్పష్టంగా కనిపించేలా త్వరలోనే మరిన్ని సోలార్ బ్లింకింగ్ స్టడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీ జె.బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, సిఐ మధుసుధన్ రావు, మరియు ఇతర ఆర్ ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# బేతంచెర్ల పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం





**జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్**

**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి( ఫిబ్రవరి 21):--**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించేటువంటి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారంగా ఏర్పడి పర్యావరణం గురించి తెలియజేయడం జరిగినది. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ గారు, డిప్యూటీ తహసిల్దార్ మారుతి గారు, వీజూా సోమ శేఖర్ గారు, బ్యాంక్ అధికారులు, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది , మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, సుమేధ స్కూల్ విద్యార్థులు మరియు పొదుపు సంఘాల మహిళలు పాల్గొనడం జరిగింది.



# అన్ని ఉత్తుత్తి ఫో(టోలే )జులే!

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 21 :**
అవన్నీ ఉత్తుత్తి ఫోజులేనా. కాదు కాదు ఉత్తుత్తి ఫోటోలు కూడా! కేవలం పత్రికల కోసం మాత్రమే విడుదల చేసే ఫోటోలు మాత్రమే ఇవి. కార్యక్రమంలో అధికార యంత్రాంగం భాగస్వామ్యం అయ్యింది కూడా లేదు. ప్రభుత్వం అమలు చేస్తుంది కనుకనే అధికార యంత్రాంగం తప్పనిసరిగా గ్రామాల వైపు పరుగులు తీస్తున్నారు తప్ప, చిత్తశుద్ధితో ఏమాత్రం పనిచేయడం లేదు. వచ్చాం పోయాం అనే రీతిలో మొక్కుబడిగా అధికారులు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం అవుతున్నారు తప్ప, ప్రజలకు అవగాహన కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నారు. వాళ్లే వస్తారు, పొరకలు తీసుకొని ఫోటోలు దిగిపోతారు, ఇంత దానికి మేమెందుకు అంటూ సామాన్య ప్రజానీకం పెదవి విరుస్తోంది. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వం ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతూ ఉంది. శనివారం నిర్వహించే కార్యక్రమంలో పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం నుండి వచ్చిన ఆదేశాల మేరకు అధికారులు గ్రామాలకు ఉదయమే చేరుకున్నారు. మండల స్థాయి అధికారులు అందరినీ ఆయా గ్రామ సచివాలయ ప్రత్యేక అధికారులుగా నియమించారు. వారి పర్యవేక్షణలోనే గ్రామాలలో పారిశుధ్య పనులు జరగాల్సి ఉంది. బండి ఆత్మకూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గాయత్రి పార్నపల్లి గ్రామానికి ప్రత్యేక అధికారి నంటు తానే ఉత్తర్వులు జారీ చేసుకున్నారు. పార్నపల్లి గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టేందుకు సచివాలయ సిబ్బంది



కార్యదర్శి అంగన్వాడీలు పూనుకున్నారు. కానీ అప్పటికే గ్రామ సర్పంచ్ షబ్బీర్ హరిత రాయబారితో కలిసి గ్రామంలో పారిశుద్ధ పనులను చేయించారు. చేసేది లేక ఎంపీడీవో గాయత్రితో పాటు సచివాలయ సిబ్బంది రోడ్డుపై పొరకలు పట్టుకొని రోడ్లు ఊడుస్తున్నట్లుగా ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. ఇక తర్వాత గ్రామంలో ఓ చిన్నపాటి ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. తర్వాత అంతా ఒక చోట గుమి గుడి చక చక ప్రతిజ్ఞ ను చదివి కార్యక్రమాన్ని మమ అనిపించారు. ఇక బండి ఆత్మకూరు సచివాలయంలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ప్రతిసారి నిర్వహించే స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఆ నలుగురే హాజరవుతూ ఉంటారు. ఫోటోలకు ఫోజులిచ్చి విసుగు వచ్చేసిందేమో! ఈసారి ఆ నలుగురు నాయకులు కూడా ప్రోగ్రాంలో పాల్గొనేందుకు మొహం చాటేశారు. ఇక చేసేది లేక సచివాలయం ప్రాంతంలో ఉన్న హోటల్లో అక్కడక్కడ టీ తాగుతున్న నలుగుర్ని పోగేసి ఫోటోలకు సిద్ధం చేశారు. ఇక్కడ కూడా ప్రతిజ్ఞ చదివించి అందర్నీ పంపించి వేశారు. ఈ కార్యక్రమాలలో సచివాలయం సిబ్బంది



అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొంటున్నారు తప్ప, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పట్ల ప్రజలు అసహనంగా ఉన్నారన్నది వాస్తవమైన విషయం. మండలంలో మిగతా గ్రామాలలో కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొని ఉండటం విచారించదగ్గ విషయం. బండి ఆత్మకూరులో పారిశుధ్య పనులు మాత్రం తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారు. గ్రామాలలో సేకరించిన తడి చెత్త పొడి చెత్తను గ్రామాలకు ఊరి బయట ఎక్కడంటే అక్కడ పడేస్తున్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వీటి నిర్వహణ కోసం డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తే, పొడిచెత్తను, ఇలా ఊరి బయట పారవేయటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో హరిత రాయబార్లు ఏదో వస్తున్నాం పోతున్నాం అనే రీతిలో పనిచేస్తున్నారు. ఇలా బాధ్యతారాహితంగా పనిచేస్తే ప్రభుత్వ నుండి వచ్చే ఐ ఆర్ ఎస్ కాల్ లకు రెండు నొక్కక ఒకటి నొక్కుతారా మరి!

## కలెక్టర్ దత్తత గ్రామంలో సాసా ప్రోగ్రాం




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 21 :**



నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియ దత్తత తీసుకున్న గ్రామంలో మండల పరిషత్ అధికారులు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్లకుంట చెంచుగూడెం ను కలెక్టర్ రాజకుమారి గనియా దత్తత తీసుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం చెంచుగూడెంలో పర్యటించి సాసా ప్రోగ్రామును చేపట్టారు. గూడెం పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించే పనులను చేపట్టారు. గిరిజనుల చేత ప్రతిజ్ఞ చేయించారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన కమ్యూనిటీ హాలును పరిశీలించారు. గిరిజనుల కొరకు ప్రత్యేకంగా తాగునీటి వసతికై ప్రత్యేకంగా ఆరో ప్లాంటును నిర్మించాలని కలెక్టర్ ఆదేశించిన మేరకు ఇక్కడ ఆర్వో ప్లాంట్ నిర్మాణం కూడా పూర్తయింది. ఈ పనులను కూడా డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం పరిశీలించారు. ఆయన వెంట గాలి చెన్నయ్యపాలెం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కూడా ఉన్నారు.

# శాంతిరాం ఆసుపత్రి వైద్యుల అద్భుతం

**తెగిపోయిన చెవిని తిరిగి అతికించిన ప్లాస్టిక్ సర్జన్ శ్రీ హర్ష.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ఆధునిక వైద్య సాంకేతికత, వైద్యుల అసాధారణ నైపుణ్యం కలిస్తే ప్రాణాపాయం నుండే కాకుండా, కోల్పోయిన శరీర భాగాలను కూడా తిరిగి పొందవచ్చని నంద్యాలలోని శాంతిరాం ఆసుపత్రి వైద్యులు నిరూపించారు. పొలం పనిలో ప్రమాదవశాత్తు తెగిపోయిన ఒక మహిళా రైతు చెవిని అత్యంత క్లిష్టమైన ప్లాస్టిక్ సర్జరీ ద్వారా విజయవంతంగా అతికించారు. ప్రమాదం జరిగిన తీరు: నంద్యాల జిల్లాకు చెందిన కృష్ణవేణి అనే మహిళా రైతు తన పొలంలో వరి కోత మిషన్ వద్ద పనులు నిర్వహిస్తుండగా ఊహించని విధంగా ప్రమాదం జరిగింది. మిషన్ పక్క నుండి వెళ్తున్న సమయంలో ఆమె ఎడమ చెవి పూర్తిగా తెగి శరీరం నుండి వేరుపడింది. గమనించిన తోటి కూలీలు వెంటనే అప్రమత్తమై, తెగిపోయిన చెవి భాగాన్ని భద్రపరిచి బాధితురాలిని వెంటనే శాంతిరాం ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ శ్రీ హర్ష సమయస్ఫూర్తి: కేసు తీవ్రతను గమనించిన ప్రముఖ ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ శ్రీ హర్ష , వెంటనే



బాధితురాలిని పరీక్షించారు. తెగిపోయిన భాగాన్ని తిరిగి అతికించడం మైక్రో-వాస్క్యులర్ రెప్లంటేషన్ అనేది వైద్య శాస్త్రంలో ఒక సవాలుతో కూడుకున్న పని. అయినప్పటికీ, డాక్టర్ శ్రీ హర్ష వారి బృందం గంటల తరబడి శ్రమించి, తెగిపడిన ఆమె చెవి భాగం లోని ఎముకను వాడి ఆమె చెవిని తిరిగి అమర్చబడింది. సర్జరీలోని ప్రధానాంశాలు: సమయపాలన: ప్రమాదం జరిగిన వెంటనే తెగిపోయిన భాగాన్ని సురక్షితంగా తీసుకురావడం వల్ల సకాలంలో సర్జరీ సాధ్యమైంది. కోలుకుంటున్న బాధితురాలు: ప్రస్తుతం బాధితురాలు ఆరోగ్యంగా ఉన్నారని, అతికించిన చెవికి రక్త ప్రసరణ సాధారణంగా జరుగుతోందని వైద్యులు ధృవీకరించారు. బాధితురాలి కృతజ్ఞతలు: తన



ముఖం వికృతంగా మారిపోతుందేమో అని భయపడిన బాధితురాలు కృష్ణవేణి, తన చెవిని తిరిగి యథావిధిగా అమర్చినందుకు డాక్టర్ శ్రీ హర్ష కి శాంతిరాం ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు డాక్టర్ శ్రీ హర్ష సూచన: "ప్రమాదం జరిగినప్పుడు శరీర భాగాలు తెగిపోతే ఆందోళన చెందకుండా, ఆ భాగాన్ని తడి లేని క్లీన్ ప్లాస్టిక్ కవర్‌లో పెట్టి, దానిని ఐస్ ముక్కలు ఉన్న మరో కవర్‌లో ఉంచి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకురావాలి." నంద్యాల ప్రాంతంలో ఇలాంటి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం పట్ల స్థానికులు, బాధితురాలి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బద్వేల్‌లో ఘనంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు

**బద్వేల్ ఫిబ్రవరి.21 (పల్లె వెలుగు)**



కడప జిల్లా బద్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ సుధ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన నాయకత్వాన్ని కొనియాడుతూ దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. అలాగే యద్దారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ గురుమోహన్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక ఆనంద నిలయంలో వైసీపీ నాయకుడు సింగనమల వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా బద్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు ఉత్సాహంగా, ఆత్మీయ వాతావరణంలో కొనసాగాయి.

## శ్రీరవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

**పల్లెవెలుగు దినపత్రిక గడివేముల మండలం:-**



అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు వంశీకృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటిని రక్షించుకోవాలని, భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలమని తెలిపారు. బంగ్లాదేశీయులు చేసిన ఉద్యమానికి నివాళిగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. భాషలు, సంస్కృతిని, చరిత్రను పరిరక్షించే అత్యంత కీలకమైన సాధనాలు మాతృభాషలను ప్రోత్సహించడం వల్ల సాధ్యమవుతుందని, అందుకే అమ్మ భాషను అందరూ కాపాడుకోవాలని , జీవనం కోసం పరభాషను నేర్చుకోవచ్చు గాని కన్నతల్లి వంటి మన తెలుగు భాషను ప్రతి ఒక్కరు గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాయి హాస్టల్ అడ్మిషన్ల కోసం క్రీడాకారుల గర్జన

**తిరుపతికి తరలించే కుట్రను అడ్డుకుంటాం: క్రీడా సంఘాల జేఏసీ హెచ్చరిక**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణ కేంద్రానికి తక్షణమే అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు భారీ ఎత్తున నిరసన చేపట్టారు. నగరంలోని అవుట్‌డోర్ స్టేడియం ఎదుట నిర్వహించిన ఈ ఆందోళనలో జిల్లాలోని వివిధ క్రీడా విభాగాల ప్రతినిధులు పాల్గొని అధికారుల తీరుపై మండిపడ్డారు. కుట్రపూరితంగానే ఆలస్యం.. ఈ సందర్భంగా క్రీడా సంఘాల జేఏసీ నాయకుడు నాగరత్నమయ్య, జిల్లా ఒలింపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్ మాట్లాడుతూ.. కర్నూలు శాయి హాస్టల్‌ను తిరుపతికి తరలించేందుకు తెరవెనుక కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇందులో భాగంగానే ఇప్పటి వరకు అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని వారు విమర్శించారు. ముఖ్య అంశాలు: కోచ్‌ల తీరుపై విమర్శ: ఇతర రాష్ట్రాలకు చెందిన కోచ్‌లు ఇక్కడ సెంటర్ ఇంచార్జీలుగా ఉంటూ, ఈ కేంద్రాన్ని తిరుపతికి తరలించేందుకు




సహకరిస్తున్నారని బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు సురేష్ గౌడ్ ఆరోపించారు. ప్రభుత్వానికి విన్నపం: రాయలసీమ ముఖద్వారమైన కర్నూలులో క్రీడాకారులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ హెచ్చరిక: తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నేతలు హెచ్చరించారు. "కర్నూలు క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకోవాలని చూస్తే సహించేది లేదు. నోటిఫికేషన్ ఇచ్చే వరకు మా పోరాటం ఆగదు." క్రీడా సంఘాల ప్రతినిధులుఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు చిన్న సుంకన్న, టైక్వాండో సంఘం కార్యదర్శి సతీష్, క్రీడాకారులు రాజు, భరత్, చరణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్త మృతి -వైసిపి నాయకులు నివాళి






**బేతంచెర్ల ఫిబ్రవరి 21 (పల్లెవెలుగు) :--**
బేతంచెర్ల పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త కానాల రమణారెడ్డి (65) అనారోగ్యంతో కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.డాక్టర్ బుగ్గన సంజీవరెడ్డి ( శ్రీధర్ రెడ్డి) ఫ్యాక్టరీలో గుమస్తాగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న సౌమ్యుడు అంచెలంచెలుగా ఎదిగి నా కానాల రమణారెడ్డి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జం చలం రెడ్డి రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, కౌన్సిలర్ ఇబ్రహీం, శ్రీశైలం దేవస్థానం కమిటీ నెంబర్ బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి, వైసీపీ నాయకులు బుగ్గన మనుమోహన్ రెడ్డి, సిహెచ్ కార్తీక్ రెడ్డి, టౌన్ ఆర్.టి.ఐ వింగ్ రాఘవేంద్ర రెడ్డి . రమణారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళి లర్పించారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సన్నద్ధం




**బేతంచర్ల పల్లె వెలుగు ప్రతినిధి( ఫిబ్రవరి 21):-**
స్థానిక ఏపీ మోడల్ స్కూల్ గోరుమానుకొండ లో ఫిబ్రవరి 23వ తేదీ సోమవారం నుండి జరగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పరీక్షా కేంద్రం యొక్క చీఫ్ సూపరిండెంట్ టీ.మరియా దాస్ తెలియజేశారు. ఈ సెంటర్లో పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సరైన సమయానికి హాజరు కావాలని, ఆర్టీసీ సహకారంతో బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. విద్యార్థులందరూ తమ తమ హాల్ టికెట్లతో ఉదయం 8. 30 నిమిషాలకు పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని పరీక్షలు మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో నిర్వహిస్తారని తెలియజేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను పరామర్శించిన కంచర్ల సురేష్ రెడ్డి తాటికొండ బుగ్గరాముడు.



**పల్లె వెలుగు బండి ఆత్మకూర్.**
నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజయవర్గం బండిఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామం మజారా బరకల కాలనీ నందు నివాసం ఉంటున్న ఎరుకలి మల్లె సాలమ్మ, షేక్ మౌలాలి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి మరియు నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముడు తన స్వ గ్రామస్తులైన బాధితుల ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అంతేకాకుండా మల్లె సాలమ్మకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం కంచర్ల సురేష్ రెడ్డి 5,000/- రూపాయలు ఆర్థిక సాయం కూడా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్యం పట్టణం నందు పై అధికారులతో మాట్లాడి మన తెలుగుదేశం పార్టీ తరఫున అందచేసే విధంగా చూస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాలలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ప్రారంభించిన రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి. రెండు రోజులపాటు జరిగే టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, తెలుగు రాష్ట్రాల జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు,ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం సాయంత్రం అందజేస్తారు.
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ శనివారం నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ లాంచనంగా ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ ను డాక్టర్ రవికృష్ణ, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత రెడ్డి చెస్ బోర్డుపై పావులు కదిలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెట్టే క్రీడ అని,





నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. చెస్ అభివృద్ధి కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు,తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ క్రీడాకారులలో ఏకాగ్రత ఇనుముడింప చేస్తుందని, గెలుపు ఓటములను స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని తద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు.హేమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై మార్కులు,ర్యాంకులు కోసం ఒత్తిడి పెంచరాదని, చదువుతోపాటు క్రీడలు, కళలలో ప్రోత్సహించడం ద్వారా వారికి మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు, ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం సాయంత్రం ప్రదానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటర్ ఫణి కుమార్,డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ మణికంఠ,నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, టోర్నమెంట్ నిర్వాహకురాలు సుజాత, క్రీడాకారులు, కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి జన్మదిన వేడుకలు బద్వేల్ గడ్డకు ఆత్మగౌరవం తీసుకొచ్చిన నాయకుడికి శుభాకాంక్షలు

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 21 (పల్లె వెలుగు)**

మన బద్వేల్ గడ్డకు ఆత్మగౌరవాన్ని తీసుకువచ్చి, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ప్రియతమ నాయకుడు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి జన్మదినం సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత మూడున్నర దశాబ్దాలుగా రాజకీయ రంగంలో నిస్వార్థ సేవనే ధ్యేయంగా తీసుకుని ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు గోవిందరెడ్డి. రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం ఎలా ఉండాలో తన జీవితంతోనే నిరూపించిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. పదవులు ఆయనను వెంబడించినా, ఆయన మాత్రం ఎప్పటికీ ప్రజలనే ముందుగా ఉంచి పనిచేశారు. ప్రతి గ్రామం, ప్రతి పల్లె, ప్రతి కుటుంబం ఆయన సేవలను సాక్ష్యంగా చెబుతోంది. బద్వేల్ నియోజకవర్గాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా నిలబెట్టడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైనది. ఎన్నో సవాళ్లు, రాజకీయ ఒత్తిడులు ఎదురైనా ధైర్యం, పట్టుదలతో పార్టీ జెండాను గర్వంగా ఎగురవేశారు. కార్యకర్తలకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశనం చేస్తూ, వారిని కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తూ, అందరినీ ఒకే తాటిపై నడిపించే సమర్థ నాయకత్వాన్ని అందిస్తున్నారు. అందుకే బద్వేల్ గడ్డ అంటే గోవిందరెడ్డి, గోవిందరెడ్డి అంటే బద్వేల్ గడ్డ అని ప్రజలు గర్వంగా చెబుతున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ, సంక్షేమ పథకాల అమలులో పాటించిన నిబద్ధత, అభివృద్ధి కార్యక్రమాల్లో తీసుకున్న ముందడుగులు చిరస్మరణీయమైనవి. పేదల పట్ల అనురాగం, యువత పట్ల ప్రోత్సాహం, మహిళల సాధికారత పట్ల కట్టుబాటు ఆయన వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నతంగా నిలబెట్టాయి. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ముందుండి సహాయం చేయడం, సంతోషాల్లో భాగస్వామి కావడం ఆయనకు ప్రత్యేక లక్షణం. రాజకీయ నాయకుడిగానే కాకుండా, మంచి మనసున్న వ్యక్తిగా, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ప్రజల విశ్వాసాన్ని పొందడమే కాదు, దాన్ని నిలబెట్టుకోవడంలో కూడా గోవిందరెడ్డి విజయవంతమయ్యారు. ఈ ప్రత్యేక సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో, మరింత శక్తి సామర్థ్యాలతో నిండిన దీర్ఘాయుష్షు కలగాలని మనస్ఫూర్తిగా



కోరుకుంటున్నాము. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో బద్వేల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నాము. జన్మదిన శుభాకాంక్షలు డీసీ గోవిందరెడ్డి ప్రజల ఆశల దీపస్తంభంగా ఎల్లప్పుడూ నిలవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోచెత్త రవి రవి ప్రకాశ్ రెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్, చాపాటి సాయి నారాయణ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సి భాష, రాళ్లపల్లి నరసింహులు (జిల్లా ఆర్గనైజర్), గాజుల పల్లె రవిచంద్రారెడ్డి, గాజుల పల్లె జనార్ధన్ రెడ్డి సర్పంచ్, విజయముల పుల్లారెడ్డి, మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంపై దాడి నీతిమాలిన చర్య

**బీజేపీ గుండాల తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (కళా వెంకట్రావు భవనం) కార్యాలయంపై బీజేపీ యువమోర్చా కార్యకర్తలు దాడికి పాల్పడటం అత్యంత నీతిమాలిన చర్య అని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్ బాబు తీవ్రంగా విమర్శించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పోలీసుల సమక్షంలోనే విధ్వంసం. పార్టీ కార్యాలయానికి రక్షణ కల్పించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బోయ ఇప్పటికే ఎస్పీ, స్థానిక సీఐలను కోరారని సుధాకర్ బాబు తెలిపారు. అయితే, పోలీసులు రక్షణగా ఉన్న సమయంలోనే బీజేపీ యువమోర్చా కార్యకర్తలు కార్యాలయంపై దాడి చేయడం, గేట్లను ధ్వంసం చేయడం, ఫ్లెక్సీలను చింపివేయడం దారుణమన్నారు. మన అగ్రనేత రాహుల్ గాంధీని కఠిన పదజాలంతో దూషించడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. కర్నూలు రాజకీయ సంస్కృతికి విరుద్ధం "కర్నూలు జిల్లాలో రాజకీయ నాయకులందరం ఎంతో సామరస్యంతో, ఒకరినొకరు గౌరవించుకుంటూ ఉంటాం. ఏ పార్టీ కూడా మరో పార్టీ కార్యాలయంపై దాడి చేసిన చరిత్ర ఇక్కడ లేదు. కానీ మతతత్వ ప్రేరేపిత బీజేపీ కార్యకర్తలు సరికొత్త నాటకానికి తెరలేపారు," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలపాలి తప్ప, ఇలాంటి దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షాలపై విమర్శలు హింస ద్వారా అధికారం చేపట్టడమే బీజేపీ ధ్యేయమని సుధాకర్ బాబు ఎద్దేవా చేశారు. గోద్రా మారణహోమం మోదీ పుణ్యమేనని గతంలో సాక్షాత్తు చంద్రబాబు నాయుడే అన్నారని గుర్తు చేశారు. క్రిమినల్ చరిత్ర ఉన్న అమిత్ షా వంటి వారు హోం మంత్రిగా ఉంటే, వారి కింద ఉన్న కార్యకర్తలు ఇంతకంటే ఏం చేస్తారని విమర్శించారు. ఎస్పీకి విన్నపం.. తక్షణ అరెస్టులకు డిమాండ్ జిల్లా ఎస్పీ గారు వెంటనే స్పందించి సిసి టీవీ ఫుటేజీల ఆధారంగా దాడికి పాల్పడిన వారిని గుర్తించి, కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ నేతలు సయ్యద్ ఖాద్రి పాషా, బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాజా హుస్సేన్, రేపల్లె ప్రతాప్, సయ్యద్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు రాజకీయాల్లో 'యుద్ధం'-కాంగ్రెస్ ఆఫీసుపై బీజేపీ శ్రేణుల 'దండయాత్ర'!

**విధ్వంసానికి దిగిన యువమోర్చా.. ఖాకీల కళ్లెదుటే 'కళా వెంకట్రావు భవనం' ధ్వంసం!**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**




రాజకీయ ప్రశాంతతకు నెలవైన కర్నూలు నగరం శనివారం అగ్నిగుండంగా మారింది. ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను కాంగ్రెస్ అడ్డుకుందన్న నెపంతో, బీజేపీ యువమోర్చా శ్రేణులు కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంపై 'యుద్ధం' ప్రకటించాయి. 'కళా వెంకట్రావు భవనం'పై మెరుపు దాడికి దిగిన కాషాయ దళం, కార్యాలయాన్ని అక్షరాలా దిగ్బంధించి విధ్వంసం సృష్టించింది. గేట్ల విరగ్గొట్టడం, ఫ్లెక్సీల చింపివేత, దిష్టిబొమ్మల దహనంతో నగర వీధులు ఉద్రిక్తతతో అట్టుడికాయి. కాషాయ దళం గర్జన: 'ఖబడ్దార్ కాంగ్రెస్.. గుడ్డలూడదీసి కొడతాం!' బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు కాంగ్రెస్ కార్యాలయం వద్ద బీభత్సం సృష్టించారు. పోలీసు బారికేడ్లను దాటుకుని లోపలికి దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో వాతావరణం నిప్పుల కొలిమిలా మారింది. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి నిప్పులు చెరిగారు: దేశద్రోహ రాజకీయాలు: ప్రపంచ దేశాల ముందు భారత ఖ్యాతిని చాటే ఏఐ సమ్మిట్‌ను అడ్డుకోవడం కాంగ్రెస్ కుటిల నీతికి పరాకాష్ట. ప్రతాపం చూపిస్తాం: దేశాభివృద్ధికి అడ్డుపడితే కాంగ్రెస్ నేతలను రోడ్లపైనే గుడ్డలూడదీసి కొడతామని అత్యంత ఘాటుగా హెచ్చరించారు. ముట్టడి ఆగదు: ఇకపై ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి కాంగ్రెస్ కార్యాలయంపై బీజేపీ దాడులు తప్పవని, ఎక్కడికక్కడ నిలదీస్తామని అల్టిమేటం జారీ చేశారు. కాంగ్రెస్ కౌంటర్: 'అధికార మదంతో బీజేపీ గుండాగిరి!' బీజేపీ శ్రేణుల దాడిని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. బీజేపీ తీరును 'నీతిమాలిన చర్య'గా అభివర్ణించారు: ఖాకీల సాక్షిగా అరాచకం: పోలీసుల రక్షణలో ఉన్న కార్యాలయంపై గేట్లు విరగ్గొట్టి దాడి చేయడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. గుండా సంస్కృతి: గాంధీ భవన్ వంటి పవిత్ర కార్యాలయాలపై దాడి చేయడం బీజేపీ 'మతతత్వ, గుండా' రాజకీయాన్ని చాటుతోందని మండిపడ్డారు. చర్యలకు డిమాండ్: సీసీ ఫుటేజీల ఆధారంగా దాడికి పాల్పడిన సునీల్ రెడ్డి సహా అందరినీ వెంటనే అరెస్టు చేసి జైల్లో వేయాలని ఎస్పీని డిమాండ్ చేశారు. నిప్పుల కొలిమిగా నగర వీధులు.. ఖాకీల కట్టడి! యువమోర్చా కార్యకర్తలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా అడ్డుకున్న పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాట, ముష్టిఘాటలు జరిగాయి. పరిస్థితి చేయి దాటిపోవడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పి, వాటర్ క్యానన్లతో ఆందోళనకారులను చెల్లాచెదురు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ, ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళనలు నగరవాసులను వెంటాడుతున్నాయి.

## ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మహేష్ హెచ్చరిక

**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్)**

**రిపోర్టర్ మహేష్ :-**



గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలంటూ ఏఐటీయూసీ కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడు మహేష్ గట్టిగా డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు రాత్రింబవళ్లు ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, గర్భిణీలు, చిన్నారులు మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తున్నప్పటికీ, వారికి తగిన గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, ప్రోత్సాహక భత్యాలు అందకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ బకాయిలను వెంటనే చెల్లించడంతో పాటు కనీస వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగ హోదా కల్పించాలని, సామాజిక భద్రతా పథకాలు అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించిన ఆశా వర్కర్లను ప్రభుత్వం గౌరవించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని మహేష్ హెచ్చరించారు. తదనంతరం ఈనెల 26వ తారీఖున జరగబోయే మండల ద్వితీయ మహాసభకు ఆశా వర్కర్లు, కర్షకులు, అసంఘటిత కార్మికులు, మొదలగు కార్మిక సంఘాలకు చెందినటువంటి కార్మికులు ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరడమైనది. ఈ సందర్భంగా యూనియన్ , ఆశా వర్కర్లు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లె వెలుగు వార్తకు స్పందనతో పల్లె ప్రజలకు రోడ్డు సౌకర్యం







**-అప్పుడు బురదమయంగాఉన్న రహదారి**

**ఇప్పుడు వేస్తున్న సిసి రహదారి**

**-(అప్పుడు బురదమయంగా ఉన్న రోడ్డు, ఇప్పుడు రాజ బాటగా మారుతున్న తీరు )**

**దొర్నిపాడుఫిబ్రవరి 21 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడుమండలంలోని అర్జునాపురం గ్రామ ప్రజలు, రైతులు, ప్రయాణికులు, నందింపల్లె మీదుగా నంద్యాలకు వెళ్లాలన్న రైతులు ధాన్యాలు ఇండ్లకు తెచ్చుకోవాలన్న బురదమయంగా ఉన్న దారిలో నరకయాతన అనుభవిస్తూ నడక సాగించారు పల్లె వెలుగు పత్రిక లో దారి దుస్థితిని గురించి వార్త రావడంతో అధికారులు స్పందించి మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నారు, ఇందుకు కారణం పత్రికలగొప్పతనం అని ప్రజలు చెప్పుకుంటున్నారు, రెండు గ్రామాల ప్రజలు వాపోయిన తీరును పల్లె వెలుగు పత్రిక వెలుగులోనికితేవడంతో రోడ్డుకు మోక్షం కలిగిందని ప్రజలు అంటున్నారు, అర్జునాపురంగ్రామం నుండి నందింపల్లి గ్రామం వరకు 650 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి 45 లక్షలు నిధులతో రోడ్డు పనులు చేపట్టినట్లు పంచాయతీ రాజ్ డిఈ వెంకట్ రెడ్డి ,ఏ,ఈ ,పుల్లయ్యలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతగా సిసి రోడ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు, రోడ్డు పనులను శనివారం పరిశీలించారు,రెండు మూడు రోజుల్లో రోడ్డు పనులు పూర్తవుతాయని డి ఈ తెలిపారు.

## నంద్యాల జిల్లా వడ్డెర కుల బందువుల కొరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహణ

**వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ......**

**పల్లెవెలుగు దినపత్రిక**



నంద్యాల జిల్లా హెడక్వాటర్ లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వడ్డెర కులబందువుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లాల వారీగా పర్యటన లో భాగంగా మన ఐకాన్ శ్రీ వడ్డె ఓబన్న గారి సొంత జిల్లా అయినటువంటి నంద్యాల జిల్లా నుండి గ్రీవెన్స్ డే కార్యక్రమం శ్రీ మల్లె ఈశ్వర్ రావు టవడ్డెర సంక్షేమం & అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ఊ గారి సమక్షంలో మీ కోసం-మీ ఈశ్వర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కులభందులు తెలిపిన సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, సమస్యలకు తగిన పరిష్కారం అందేలా చూస్తానని చైర్మన్ గారు అన్నారు. ఈ కార్యక్రమం లో మంజుల సుబ్బారాయుడు,పీవీ సుబ్బయ్య,వడ్డె జనార్దన్, బాల నరసింహుడు, చల్లా మద్దిలేటి, బివిఎన్ రాజు, కేతన సురేష్ మరియు వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు.

## బండ లాగుడు పోటీలు: విజేతలకు బహుమతులు అందజేసిన కోట్ల సుజాతమ్మ



(నగదు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ)

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన బండ లాగుడు పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ నగదు బహుమతులు అందజేసి అభినందించారు. నాగార్జున కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలు మన సంప్రదాయానికి మరియు పూర్వీకుల వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎద్దుల బండ లాగుడు పోటీలు రైతు బిడ్డల పౌరుషానికి, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. యువత ఇటువంటి క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునిక కాలంలో అంతరించిపోతున్న గ్రామీణ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విజేతల కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో వీరు మరింత ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, కాజా పీర్, సుదర్శన్, రామ్మోహన్, మోహన్, రమణయ్య రాముడు,గ్రామ ప్రముఖులు, క్రీడాకారులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ఇచ్చి.. సరుకులు తీసుకెళ్ళండి -ప్యాపిలిలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం



(స్వచ్ఛరత వాహనాన్ని జండా ఊపి ప్రారంభిస్తున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల)



**పల్లె వెలుగు -ప్యాపిలి**

సమాజంలో ప్లాస్టిక్ రహితంగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ రథం వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా ఈ వాహనాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తుక్కు ఇవ్వండి సరకులు తీసుకోండి అనే నినాదంతో ఈ రథం ఇంటింటికీ తిరుగుతుంది. ప్రజలు తమ ఇళ్లలోని ప్లాస్టిక్ వ్యర్థాలను అందజేస్తే, దానికి బదులుగా వారికి అవసరమైన నిత్యావసర సరుకులను అక్కడికక్కడే అందజేస్తారని సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్‌కు పంపడం జరుగుతుందన్నారు. పర్యావరణ హితం ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. "గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే కేవలం అధికారుల వల్లే సాధ్యం కాదు, ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంతో అవసరమని ఈ స్వచ్ఛ రథం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో ప్యాపిలి మండలం ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, కాజా పీర్, సుదర్శన్, రామ్మోహన్, నాగేంద్ర, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ ఏ ఓ శివకుమార్ గౌడ్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్, ఎన్ఆర్జిఎస్ ఏపీ ఓ రవీంద్ర,మధు,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ కోడూరు, వెంగల్ రెడ్డి పేటలో గ్రామసభలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 21:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు,వెంగల్రెడ్డి పేట గ్రామాలలో శనివారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన పనులు 19వ విడత సామాజిక తనిఖీలు రెండు పంచాయతీలలో గ్రామసభలు జరిగాయి. గ్రామపంచాయతీ సర్పంచ్ నాగమణి, పంచాయతీ కార్యదర్శి చక్రధర్, భార్గవి గ్రామ పెద్దలు శ్రీనివాసులు, రామకృష్ణ, వెంకటరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి ఉపాధి హామీ వేతనదారులు డిఆర్పి, ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారని ఎపిఓ డాక్టర్ వసుధ తెలిపారు.

## బద్వేల్ టిడిపి కార్యాలయంలో బ్రహ్మోత్సవాల పుస్తకాలు, గోడపత్రాల ఆవిష్కరణ



**బద్వేల్ ఫిబ్రవరి 21 (పల్లె వెలుగు)**

బద్వేల్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ చేతుల మీదగా లక్ష్మీపాలెం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పుస్తకాలు, గోడపత్రాలను ఆవిష్కరించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 26వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చాటకొండ సత్య సంజీవ కుమార్, టిడిపి నాయకులు వెంగల్ రెడ్డి, మెంటా చంద్రయ్య, ఒంటె పేరయ్య, గానుగపెంట శ్రీనివాసులు, రైస్ మిల్లు ప్రసాద్, చెవుల ప్రసాదు, అమర్నాథ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఆలయ ఈవో రామలింగారెడ్డి, ఆలయ అధికారి కొండయ్యతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కోటపాడు లో అలరించిన అద్భుతమైన కోలాట ఉత్సవం

**శివ గౌరీ గణేశ కమిటీ వారి కోలాట గజ్జల పూజ**



**శిరివెళ్ల : (పల్లెవెలుగు) సిరివెళ్ల**

మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శివ గౌరీ గణేశ కమిటీ వారి కోలాట బృందం వారిచే శనివారం నాడు గజ్జల పూజ నిర్వహించారు. అందరినీ ఆకట్టుకునే నృత్యం కోలాటం, భక్తి ,జానపద, సినిమా పాటలు, డీజే పాటలతో ఆడుతూ పాడుతూ, కోలాటం ఆడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవారికి కన్నుల పండుగ అయినట్టయింది. కడప జిల్లా, నంద్యాల జిల్లా చాలామంది అంగరంగ వైభవంగా నిర్వహించబడిన కోలాట పర్ణశాల లో భక్తి పాటలు ప్రదర్శించి, వీటివల్ల కండరాల బలాన్ని పెంచి ,ఏకాగ్రత ను పెంచుతాయి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా కోలాటం చెక్కభజనలు లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు, కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకరించడానికి వచ్చిన గ్రామస్తులకు, ఇతర గ్రామంలో నుండి వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో గత మూడు నెలలుగా కోలాటం గురువుల చేత కో..

# కలెక్టరేట్ ఆవరణలో “స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం



**పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే “స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్వయంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు. కలెక్టరేట్ ప్రధాన ఆవరణతో పాటు



పి.జి.ఆర్.ఎస్ హాల్ పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు. చెత్త, వ్యర్థ పదార్థాలను తొలగించి, ఒక చిన్న కాగితం కూడా కనపడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చురుకుగా పాల్గొని పరిశుభ్రతపై తమ నిబద్ధతను చాటారు. ప్రతి ఒక్కరూ సమిష్టి బాధ్యతగా భావించి శుభ్రత కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అనంతరం



జిల్లా కలెక్టర్ సమక్షంలో సిబ్బంది అందరూ “స్వచ్ఛ ఆంధ్ర” ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని, శుభ్రతను జీవిత విధానంగా అవలంబించాల్సిన అవసరాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా ‘స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్’

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి**

**పల్లె వెలుగు- డోన్**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివాస్” కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. “జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్” థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆసుపత్రి పరిసరాలను కలియతిరిగి, పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు. నిరంతరం శ్రమిస్తూ ఆసుపత్రిని శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అధికారులతో కలిసి మొక్కలు నాటి, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ



**మాట్లాడుతున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల**

బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. చెత్తను తడి, పొడి చెత్తగా వర్గీకరించి సక్రమంగా నిర్వహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణంలో వైద్య సేవలు పొందేలా అధికారులు



అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. “స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివాస్” ద్వారానే పరిశుభ్రమైన మరియు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్,ఆసుపత్రి సూపరింటెండెంట్ హనీఫ్, వలసల రామకృష్ణ, రాఘవేంద్ర గౌడ్,సలీంద్ర శ్రీనివాసులు,వైద్యులు, మున్సిపల్ అధికారులు మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్యాపిలి బస్టాండ్‌లో మెరుగైన వసతులు కల్పించాలి-ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరచాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టం చేయాలని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ప్యాపిలి బస్టాండ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పార్కింగ్ సమస్యపై ప్రత్యేక దృష్టి. బస్టాండ్‌లో వాహనాల పార్కింగ్ వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే, డిపో మేనేజర్‌తో ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వాహనాల క్రమబద్ధీకరణ కోసం తగిన స్థలాన్ని కేటాయించాలని సూచించారు. బస్సులు వచ్చే సమయంలో ప్రయాణికులకు అంతరాయం కలగకుండా పార్కింగ్ జోన్లను ఏర్పాటు చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్ల పరిశీలన.



ప్రయాణికుల రక్షణకు పెద్దపీట వేయాలని చెప్తూ, బస్టాండ్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఎమ్మెల్యే స్వయంగా తనిఖీ చేశారు. “ప్రయాణికుల భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదు. నిరంతరం నిఘా కొనసాగేలా సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయాలి,“ అని ఆయన అధికారులను ఆదేశించారు. అధికారులకు ఆదేశాలు. బస్టాండ్‌లో తాగునీరు, కూర్చునే సదుపాయాలతో పాటు ఇతర మౌలిక



వసతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,ఎస్ ఐ నాగార్జున, కాజాపీర్, శ్రీనివాసులు, సుదర్శన్,ఎస్కే వలి,వెంకటేష్, రమేష్, రంగాపురం వెంకటేష్ స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# వడ్డెరల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు

**పల్లె వెలుగు- ప్యాపిలి**

వడ్డెర కులస్తుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని వడ్డెర కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ‘వడ్డెరల ముఖ్య ఆత్మీయ సమావేశం‘లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వడ్డెర్ల చిరకాల కోరికను మన్నించి, వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని కొనియాడారు. కూటమి ప్రభుత్వ హయాంలో వడ్డెరలకు తగిన గుర్తింపు, రాజకీయ ప్రాధాన్యత



లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు మరియు అఖిల భారత జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం యువజన ప్రధాన కార్యదర్శి చల్లా అనుదీప్ కుమార్ మాట్లాడుతూ..వడ్డెరలను తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలి. ప్రతి మండల కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. ప్రతి నియోజకవర్గంలో వడ్డెర సామాజిక భవనాల



(కమ్యూనిటీ హాల్స్) నిర్మాణం చేపట్టాలి. క్వారీల్లో ప్రాణాలకు తెగించి పనిచేసే వడ్డెర కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్లు తుమ్మిశెట్టి రమాదేవి, జంపేటి మహాలక్ష్మి, మాజీ డైరెక్టర్ వడ్డే తిరుపాలు బాబు, మంజుల సుబ్బారాయుడు, మాణిక్యం మరియు జిల్లా వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం









**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ ,కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 21 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 810 మంది పై ,హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 642 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 270 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 1,187 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 2,137 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ వార్షిక క్రీడా సంబరాలు

**'బ్లేజింగ్ రాకెట్స్ - 2026' పోస్టర్‌ను ఆవిష్కరించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల స్థానిక శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీలలో నిర్వహించ తలపెట్టిన వార్షిక క్రీడా వేడుకలు 'బ్లేజింగ్ రాకెట్స్ - 2026' కు సంబంధించిన గోడపత్రికను (పోస్టర్) ను నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ శనివారం ఆవిష్కరించారు. నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాఠశాల యాజమాన్యం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, ఈ క్రీడా సంబరాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు శారీరక ధారుడ్యం, మానసిక ఉల్లాసం కోసం విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంతటి భారీ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్న శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్స్ చైర్మన్ సుధాకర్ , వివిధ పాఠశాలల కరస్పాండెంట్ ఇసాక్ వలి , వికాస్ వలి, ఉత్తేజ్ , హుస్సేన్ భాష, అభ్యుదయ వలి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# 'మై టిడిపి' యాప్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎన్ఎండి ఫిరోజ్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు మరియు పార్టీ సమాచారాన్ని కార్యకర్తలకు వేగంగా చేరవేసేందుకు రూపొందించిన 'మై టిడిపి' (మై టిడిపి) యాప్ పోస్టర్‌ను నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ శనివారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని "స్టేట్ టు బూత్ – లీడర్ టు కేడర్" అనే నినాదంతో ఈ యాప్‌ను పార్టీ రూపొందించిందని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యలపై సంబంధించిన సమాచారం క్షణాల్లో కార్యకర్తల మొబైల్‌కు చేరుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీకి సంబంధించిన ప్రతి అప్‌డేట్ నేరుగా కార్యకర్తలకు అందుతుందని , పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సులభంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు . యాప్ వినియోగంలో ఏవైనా సందేహాలు ఉంటే 8886629888 నంబర్‌కు ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు సంప్రదించవచ్చని సూచించారు. నంద్యాల నియోజకవర్గంలోని తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, రంగ ప్రసాద్, గోవింద నాయుడు,భాస్కర్, సైలాబ్, నూనెపల్లె జయప్రకాష్ (జెపి), బాలు, జార్జ్, శరత్ పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**-మార్చి 14 నుండి పరీక్షలు అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**-మాల్‌ప్రాక్టీస్‌కు తావులేకుండా చర్యలు**

**-పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి**

**పల్లె వెలుగు**



వచ్చేనెల మార్చి 14 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా, లోపరహితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన పర్యవేక్షణలో ఎస్ఎస్సీ విధులు నిర్వహించే సూపరింటెండెంట్లు, విభాగాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐడిఓసి సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారులు, కేంద్ర సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, వాహన ఇన్‌చార్జీలు హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఈ పరీక్షలు ఎలాంటి లోపాలు లేకుండా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో చరవాణులు అనుమతించకూడదని, విధుల్లో ఉన్న ప్రతి అధికారి గుర్తింపు కార్డు ధరించాలన్నారు. తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, సరిపడా బెంచీలు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్రశాంత వాతావరణం కోసం పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ శాఖకు ఆదేశించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు. మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు రవాణా, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లా పరీక్షల విభాగం డైరెక్టర్ నరేందర్ మాట్లాడుతూ హాల్ టికెట్లు, ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమన్నారు. ఆన్సర్ స్క్రిప్టులను సబ్జెక్టు, మీడియం, కేంద్రాల వారీగా సక్రమంగా ప్యాక్ చేసి పంపించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకింగ్ సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిఇఓ రాము సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వడ్డెర కుల బందువుల కొరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహణ

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల జిల్లా హెడక్వాటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వడ్డెర కులబందువుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లాల వారీగా పర్యటన లో భాగంగా మన ఐకాన్ వడ్డె ఓబన్న సొంత జిల్లా అయినటువంటి నంద్యాల జిల్లా నుండి గ్రీవెన్స్ డే కార్యక్రమం మల్లె ఈశ్వర్ రావు టవడ్డెర సంక్షేమం & అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ఊ సమక్షంలో మీ కోసం-మీ ఈశ్వర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కులభందులు తెలిపిన సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, సమస్యలకు తగిన పరిష్కారం అందేలా చూస్థానానికి చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమం లో మంజుల సుబ్బారాయుడు,పీవీ సుబ్బయ్య,వడ్డె జనార్ధన్, బాల నరసింహుడు, చల్లా మద్దిలేటి(నంద్యాల), బివిఎన్ రాజు, కేతన సురేష్ మరియు వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు.

## మహిళల కమిటీ ఏర్పాటు

## -హక్కులకై పోరాటం

**రంగారెడ్డి రాజేంద్రనగర్ పల్లె వెలుగు ప్రతినిధి:**



బిసిడబ్ల్యూ మహిళా కమిటీ ఎన్నిక. రాజేంద్రనగర్. భవన నిర్మాణ కార్మికుల శ్రామిక మహిళా కమిటీ ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యురాలు కాత్రావత్ కవిత హాజరై మాట్లాడుతూ అనేక ప్రాంతాల నుండి హైదరాబాద్ మహా నగరానికి జీవనోపాధి కోసం వచ్చి వివిధ రకాల పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎక్కువగా లేబర్ అడ్డాల దగ్గరికి పని కోసం వెళతారు ఈ క్రమంలో అడ్డా ప్రాంతాలలో ఉన్న మహిళలకు అనేక రకాలైన సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి అవుతున్నారు కాబట్టి మహిళా సమస్యలు అలాగే అడ్డాల దగ్గర వాష్రూమ్స్ లేకపోవడం, పనికి వెళ్లిన దగ్గర ఒత్తిడి లకు గురిచేయడం, పనిచేయించుకొని డబ్బులు ఇవ్వకపోవడం, ఇలా అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు కనుక మహిళల సమస్యల మీద మాట్లాడడానికి మహిళా కమిటీలు ఉంటే బాగుంటుంది అనే అభిప్రాయంతో ఈ మహిళా కమిటీలను నియామకం చేయడం జరుగుతుంది. అలాగే అడ్డాల దగ్గర మంచినీటి సౌకర్యం కల్పించాలి, అడ్డాల దగ్గర ఐదు రూపాయల భోజనం సదుపాయం, అడ్డాల దగ్గర బాత్రూమ్స్ కూడా కట్టించాలి, అడ్డాలకు స్థలాని కేటాయించాలి,షెడ్ల నిర్మాణం జరిపించాలి. కార్మికుల కోసం ఇలాంటి వసతులను ప్రభుత్వమే కల్పించాలి అని మాట్లాడుతూ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. లిఅధ్యక్షురాలుగా మదనమ్మ, కార్యదర్శిగా పూజ, ఉపాధ్యక్షురాలుగా సత్యమ్మ, కోశాధికారిగా దివ్య, సహాయ కార్యదర్శిగా అలివేలు, కమిటీ సభ్యురాలుగా అంబిక, మంజుల, చిన్నమ్మ, సురేఖ, బండారి చిన్నమ్మ మొదలగు కార్మికురాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్పంచుల శిక్షణా తరగతులు

**శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సర్పంచ్ ప్రసాద్**



**వెల్దండ ఫిబ్రవరి 21 ప్రతినిధి రామాంజనేయులు పల్లె వెలుగు దినపత్రిక:**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కల్వకుర్తి డివిజన్లోని 116 గ్రామాల సర్పంచులకు సమావేశం నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని కల్వకుర్తి, వెల్దండ, ఊర్కొండ, వంగూర్ చారకొండ మండలాల సర్పంచులు హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతుల్లో భాగంగా బొల్లంపల్లి సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎన్ని అడ్డంకులు ఎదురైనా అభివృద్ధి విషయంలో రాజీ పడేదే లేదని, ముఖ్యంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, రహదారులు విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత నివ్వాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు , డిపిఓలు, ఎంపీడీవోలు, వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్




పల్లె వెలుగు

పదవ తరగతి వార్షిక పరీక్షలను సక్రమంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ అధికారులు సమగ్ర అవగాహన ఒరియంటేషన్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కలెక్టరేట్ సమీక్ష సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, రవాణా, సీలింగ్ అన్‌సీలింగ్ విధానం, పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ల సమన్వయం వంటి అంశాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాల న్నారు. జిల్లాలో మొత్తం 12403 మంది విద్యార్థులు, 69 పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, శు చిమందిరాలు, ఫర్నిచర్, ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించబడుతున్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం స్క్రైబ్ సౌకర్యం, అవసరమైన చోట వీల్‌చైర్లు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. పరీక్షలను నిబంధనల ప్రకారం, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందు కు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్ష విభాగం సీనయ్య,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు

-కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐలకు షాక్

-కండువా కప్పి ఆహ్వానించిన పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

-సామాజిక న్యాయం సాధనమే లక్ష్యమని స్పష్టం



పల్లె వెలుగు

ఎల్.బి నగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ డివిజన్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీగా చేరికలు చోటుచేసుకున్నాయి. సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలకు రాజీనామా చేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్తగా చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం సాధన, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దశాబ్దాలుగా రాజ్యాధికారాన్ని చూడని వర్గాలను అధికార స్థానాల్లో నిలబెట్టడమే తమ అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. కొత్తగా చేరిన నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు తమను ఆకర్షించాయని తెలిపారు. నాగోల్ డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నరసయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అధర్మం గెలిచింది-న్యాయం ఓడింది

పల్లె వెలుగు ఫిబ్రవరి 21



ప్రజలు ఇచ్చిన తీర్పును కాదని దొడ్డిదారిన ఎక్స్‌అఫీషియో ఓట్లను నమోదు చేయించుకొని ఉద్యమ ఖిల్లా అయిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలో వేసుకున్నది. ఇదేనా ప్రజాపాలన ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తూ ధర్మబద్ధంగా చేసే పాలనను ప్రజా పాలన అంటారు. కానీ నేడు ప్రజాపాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అధర్మ పాలన సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నది. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా తీర్పునకు వ్యతిరేకంగా తమ పార్టీ వారిని అందలమెక్కిస్తూ ప్రజలు అసహ్యించు కునేలా చేసింది.

# గ్రామీణ గృహాల మంజూరుకు కేంద్రానికి విజ్ఞప్తి

-కనీసం ఈ ఏడాదిలో మూడు లక్షల ఇండ్లు ఇవ్వాలని అభ్యర్థన

-పేదల సొంతింటి కల నెరవేర్చడమే రాష్ట్ర సంకల్పం

-కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రితో మంత్రి పొంగులేటి భేటీ

పల్లె వెలుగు

గ్రామీణ ప్రాంతాల్లో గడచిన పన్నెండు సంవత్సరాలుగా ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని పేర్కొంటూ, కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో పేదల గృహ నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, పది సంవత్సరాల్లో కేంద్రం నుంచి ఒక్క ఇల్లు కూడా తీసుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కేంద్రం సహకరిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ రెండో దశలో అధికారికంగా చేరిందని, ఇంటింటికీ నిర్వహించిన సర్వే ద్వారా పదకొండు లక్షల యాభై ఏడు వేల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు వివరించారు. గత పన్నెండు ఏళ్ల



పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి వెల్లడించారు. పేదలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో రైతుబడి అగ్రి షోలో హరీష్ రావు

-రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, సబ్సిడీ అవసరమని పిలుపు

-దిగుమతుల విధానంపై కేంద్రాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి

-రైతుబంధు సకాలంలో విడుదల చేయాలని డిమాండ్

పల్లె వెలుగు

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రైతుబడి అగ్రి షో కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతుబడి రాజేందర్ రెడ్డి రైతులకు పంటలపై అవగాహన కల్పిస్తున్న సేవలను అభినందించారు. దక్షిణ భారతదేశంలోనే లక్షలాది మంది అనుచరులతో వ్యవసాయ సమాచారం పంచుకుంటున్నారని పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా పట్టుపురుగుల పెంపకంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. తీర ప్రాంతాల్లోనే పండే ఆయిల్ పామ్ సాగు ఇప్పుడు తెలంగాణలో విస్తరించిందని, గత ప్రభుత్వం దీన్ని ప్రోత్సహించిందని అన్నారు. సిద్ధిపేటలో పన్నెండు వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రాబోయే రోజుల్లో ఇది మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఒకప్పుడు కరువు ప్రాంతంగా ఉన్న తెలంగాణలో సాగునీరు, తాగునీటి కొరత తీవ్రంగా ఉండేదని గుర్తుచేశారు. చెరువుల పునరుద్ధరణ, ప్రాజెక్టుల పూర్తి ద్వారా కరువును పారదోలినట్లు చెప్పారు. ప్రస్తుతం దేశంలోనే అధికంగా ధాన్యం పండించే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అత్యవసరమని, కార్మికుల కొరత పెద్ద సమస్యగా మారిందని వివరించారు. యంత్రాలను వినియోగించినప్పుడే వ్యవసాయం లాభదాయకమవుతుందని, వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ మళ్లీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రెండున్నర ఏళ్లుగా యంత్రాలపై సబ్సిడీ లేకపోవడం రైతులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. అమెరికాతో ఒప్పందాల వల్ల సోయా,



మక్క, పత్తి వంటి పంటలు సుంకం లేకుండా దిగుమతి అవుతున్నాయని, దీనివల్ల దేశీయ రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించడంపై కూడా ప్రశ్నించారు. రైతుబంధు సకాలంలో విడుదల చేయాలని, రైతుల సమస్యలను ప్రభుత్వం రైతు కోణంలో ఆలోచించాలని హరీష్ రావు కోరారు.

# ఆందోల్‌లో పరిశ్రమల విస్తరణకు ప్రోత్సాహం

-మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యం

-విద్య, వైద్య రంగాల కేంద్రంగా ఆందోల్ ఎదుగుదల

-సింగూర్ ప్రాజెక్టుతో సాగునీటి విస్తరణకు ప్రణాళికలు

-మంత్రి దామోదర్ రాజనర్సింహ

పల్లె వెలుగు

సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్డీ డిస్టిలరీని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గాన్ని విద్య, వైద్య రంగాల కేంద్రంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం నలభై వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, త్వరలో మరో లక్ష ఎకరాలకు నీరు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రైతులకు స్థిరమైన నీటి వనరులు కల్పించడం ద్వారా వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్తగా చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం సాధన, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దశాబ్దాలుగా రాజ్యాధికారాన్ని చూడని వర్గాలను అధికార స్థానాల్లో నిలబెట్టడమే తమ అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. కొత్తగా చేరిన నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు తమను ఆకర్షించాయని తెలిపారు. నాగోల్ డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నరసయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం



అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆర్ఆర్డీ డిస్టిలరీ యాజమాన్యాన్ని అభినందిస్తూ, స్థానికులకు ఉపాధి కల్పించడం శ్లాఘనీయమన్నారు. భవిష్యత్తులో ఈ పరిశ్రమ మరింత విస్తరించి మరో ఐదు వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్ఆర్డీ డిస్టిలరీ నిర్వాహకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సోదరుడి జ్ఞాపకార్థం విద్యార్థులకు కుర్చీలు, పలకల పంపిణీ

కేసముద్రం, ఫిబ్రవరి 21

తమ సోదరుడిని మర్చిపోలేక అతని జ్ఞాపకార్థం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని జమలాపురం అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు కుర్చీలు, పలకలను శనివారం అందజేశారు. 14వ వార్డు పరిధి బడితండాకు చెందిన అజ్మీర సందీప్ ఐదవ వర్ధంతి సందర్భంగా సందీప్ జ్ఞాపకార్థంగా తన సోదరీమణులైన అజ్మీర సృజన, బానోతు ప్రియాంక జమలాపురం(బడి తండా) లోని అంగనవాడి కేంద్రంలో పిల్లలకి కుర్చీలు, పలకలను 14వ వార్డు కౌన్సిలర్ బానోత్ అరుణకుమారి దేవేందర్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లలిత, బానోతు ప్రియాంక-వీరన్న, మాజీ వార్డ్ మెంబర్ గుగులోతు భద్రమ్మ-విజయ్, వాంకుడోత్ మౌనిక- ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బిజిల్లాలో 10వ సారి బాధితులకు మొబైల్స్ అందించిన ఎస్పీ నరసింహ

**సుమారు 22 లక్షల విలువగల 107 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన పోలీసులు**

**పల్లె వెలుగు**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 22 లక్షల రూపాయల విలువ గల 107 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా 10వ సారి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు భాదితులకు శనివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం, ఆర్థిక పరమైన అంశాలకు వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు, ఇతర రాష్ట్రాలు బీహార్, ఒరిసా, జార్ఖండ్ ఇలా ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుంది, తప్పుడు ప్రవర్తన



కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదు, సామాన్యుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ అన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది అన్నారు. రోడ్డు భద్రత చర్యలు పాటించాలి. రోడ్లపై ప్రయాణం చేసే సమయంలో అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలి, కుటుంబ పెద్ద కు రోడ్డు ప్రమాదం సంభవించి ప్రాణాలు కోల్పోయే కుటుంభం పెద్ద దిక్కు కోల్పోతుంది అన్నారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు శాఖ అరైవ్ అలైవ్ అనే భద్రత మహా ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రోడ్డు భద్రత అపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. అత్యాశకు పోవద్దు ప్రజలు అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని సిబిఐ, సిఐడి లాంటి దర్యాప్తు సంస్థల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు డిజిటల్ అరెస్ట్ అబద్దం అన్నారు. ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్ పోలీసు మీకోసం ఉన్నారు, ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నాము, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక చర్యలు, అక్రమ రవాణా పై పోలీసుకు సమాచారం ఇవ్వాలి, సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై మాకు సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు, ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూ నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ సైబర్ వారియర్స్, డ్రగ్స్ నిర్మూల వారియర్స్ లాగా ఉండాలి వీటిపై సమాచారం ఇస్తే మీరు పోలిసుతో భాగస్వామ్యం అయినట్లే, సైబర్ మోసాల గురించి చుట్టుపక్కల వారికి అవగాహన కలిగించాలి. పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు.. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ , పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఘటన నేపథ్యంలో ఎమ్మెల్యేలు అరెస్టు

**-పరామర్శకు వెళ్తుండగా మేడ్చల్ చౌరస్తాలో అడ్డగింత**

**-ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి అరెస్టు**

**-ప్రజాస్వామ్య హక్కులపై బీజేపీ ప్రశ్న**



కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిపై జరిగిన దాడి ఘటన నేపథ్యంలో ఆయనను పరామర్శించేందుకు బయలుదేరిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డిని పోలీసులు మేడ్చల్ చౌరస్తా వద్ద అడ్డుకుని అరెస్టు చేశారు. కామారెడ్డిలో జరిగిన ఘటనపై స్పందిస్తూ బాధిత ఎమ్మెల్యేను పరామర్శించేందుకు వెళ్తుండగా అక్రమంగా అడ్డుకున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. పెద్దఎత్తున పోలీసులు మోహరించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ చర్యపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ప్రజాప్రతినిధులకే ప్రజాస్వామ్య హక్కులు లభించని పరిస్థితి నెలకొంటే సాధారణ ప్రజలకు ఏం న్యాయం దక్కుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కామారెడ్డి ఘటన నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు ఉద్రిక్తంగా మారాయి. ఈ వ్యవహారంపై మరిన్ని రాజకీయ ప్రతిస్పందనలు వెలువడే అవకాశముంది.

# ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలు తీవ్రతరం చేయాలి-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి అబ్బాస్

ప్రపంచంలో ఆధిపత్యం పేరుతో అమెరికా సామ్రాజ్యవాదం చేస్తున్న దురాగాతాలను ఎండగట్టాలని, సామ్రాజ్యవాదం పై ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. శనివారం రెడ్ బుక్ డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం పుస్తకాన్ని సామూహిక పఠనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా దోపిడిని కొనసాగించేందుకు అమెరికా అంతర్జాతీయ మానవ హక్కులను,న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తుందన్నారు. గతంలో ఇజ్రాయిల్ ను ప్రోత్సహించి పాలస్తీనా పై దాడులు చేసి మానవ హననం చేసిందన్నారు. సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను బెదిరిస్తూ తమ ఆధిపత్యానికి అడ్డు వస్తారని పేరుతో సోషలిస్టు దేశాలపై దాడులకు పాల్పడుతుందన్నారు. మాదకద్రవ్యాల ముఠాలతో సంబంధాలు ఉన్నాయని పేరుతో వెనిజులా అధ్యక్షుడిని అర్ధరాత్రి కిడ్నాప్ చేసి జైల్లో నిర్భందించడం దుర్మార్గమన్నారు. నిజంగా మాదకద్రవ్యాల ముఠాలను అంతం చేయాలని ఆలోచన ఉంటే మెక్సికో కొలంబియా ఈక్వేడర్ లాంటి మాదక ద్రవ్యాల ముఠాలు ప్రపంచంలో



చెలరేగిపోతుంటే వాటికి అమెరికా అండగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. వెనిజులా దేశంలో అత్యధిక భాగం లభ్యమవుతున్న చమురు నిల్వలపై ఆధిపత్యం చెలాయించేందుకే మధురోను అరెస్టు చేసి జైల్లో పెట్టారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలను ఆ దేశానికి సంబంధించిన ఫెడరల్ కోర్టు తప్పు పట్టిందని గుర్తు చేశారు.వసూలు చేసిన సుంకాలను ఆయా దేశాలకే తిరిగి చెల్లించాలని తీర్పు ఇవ్వడం ట్రంప్ కు చెంపపెట్టు లాంటిదని అన్నారు. అమెరికా విధిస్తున్న సుంకాలపై గాని అక్రమంగా కిడ్నాప్ చేసి జైల్లో పెట్టిన విషయంలో కానీ దేశ ప్రధాని మోడీ స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు ప్రపంచ దేశాలన్నీ మధురో అరెస్టు పట్ల ముక్తకంఠంతో ఖండిస్తే మోడీ కనీసం నోరు కూడా మెదపలేదన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి సాగిలబడే విధంగా దేశంలో మాత్రం కొనసాగుతుందని ఉన్నారు. అమెరికాలో ఉత్పత్తి అవుతున్న పౌల్ట్రీ,పాడి ఉత్పత్తులను అధికంగా దిగుమతి చేసుకోవాలని ఆంక్షలు విధించిన అమెరికాకు మోడీ వత్తాసు పలకడం దుర్మార్గం అన్నారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్న అమెరికా సామ్రాజవాదం పై ప్రజలందరినీ చైతన్యం చేసి పోరాటాలు ఉదురుతో చేయాలని పిలుపునిచ్చారు. పాలస్తీనా,వెనిజులా దేశాల ప్రజలకు అండగా నిలబడాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న మేకరబోయిన శేఖర్ మధ్యల జ్యోతి కొప్పుల రజిత వీరబోయిన రవి ధనియాకుల శ్రీకాంత్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి సిపిఎం సూర్యాపేట రూరల్ మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, ఆత్మకూరు మండల కార్యదర్శి అవిరే అప్పయ్య సిపిఎం జిల్లా నాయకులు చిన్నపంగి నరసయ్య,మేకనబోయిన సైదమ్మ,చెరుకు సత్యం,బోళ్ల వెంకటరెడ్డి,మండల్ రెడ్డి వెంకటరెడ్డి,దండా శ్రీనివాస్ రెడ్డి, సైదులు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో భక్తుల రద్దీ దృష్ట్యా తిరుమలలో విస్తృత ఏర్పాట్లు : టీటీడీ



తిరుమల : వేసవి సెలవుల సందర్భంగా తిరుమల రానున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న వేసవి సెలవుల సందర్భంగా తిరుమల రానున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని పద్మావతి అతిథి గృహం సుధర్మ సమావేశ మందిరంలో అధికారులతో వేసవి ఏర్పాట్లపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత రెండు,మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు వివరించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అదనపు ఈవో తెలిపారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి, గంటల వారీగా ఇన్,అవుట్ ఫ్లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ గత రెండు,మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు వివరించారు. గత వేసవిలో జూన్ నెలలో సగటున రోజుకు 80 వేల నుంచి 82 వేల మందికి దర్శనం కల్పించామని పేర్కొన్నారు. వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక ఈ సమావేశంలో టీటీడీ సీఈ సత్య నారాయణ, ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, సోమన్నారాయణ, వెంకటయ్య, వేంకటేశ్వర్లు, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కుప్పగండ్ల గ్రామంలో శ్రీ వీరనాగమ్మ కళ్యాణ మహోత్సవం



కల్వకుర్తి నియోజకవర్గం, వెల్దండ మండలం, కుప్పగండ్ల గ్రామంలో శ్రీ వీరనాగమ్మ కళ్యాణ మహోత్సవం మరియు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి నూతన యంత్రం, వృషభనాగదేవత, ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న పూజా కార్యక్రమాలకు ముందుగా ఈ రోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమాలలో తల్లోజు ఆచారి, జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు: మంగళ వాద్యం, వేదిక స్వస్తి, గోపూజ, విఘ్నేశ్వర పూజ, పుణ్యహవాచనం, పంచగవ్యం, దీక్షాధారణ, అఖండ స్థాపన, యాగశాల ప్రవేశం.సాయంత్రం 5:00 గంటలకు: మృత్యుంజయ గ్రహణ విధి, అంకురారోపణ, మదన అగ్ని స్థాపన, భవజారోహణ, మండపారాధన, నీరాజన, మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించబడ్డాయి. ఈ మహోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పరిపుష్టం చేస్తూ, భక్తుల విశేష పాల్గొనడంతో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి గారు, గట్టుపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ గారు, వెంకట్రావుపేట సర్పంచ్ మహేష్ గారు,జు× సర్పంచ్ మట్ట శారదమ్మ గారు ఆచారి మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు మట్ట పరమేష్ గారు, రవి గౌడ్, కొమ్మగోని సుబ్బయ్య, కొమ్మగోని నాగరాజు, కానుగుల మహేష్,మట్ట నాగరాజు, అక్కి వంశీ,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ మహాలింగేశ్వర స్వామి జాతర

వాలీబాల్ టోర్నమెంట్





ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 21

శ్రీ మహాలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాల సందర్భంగా ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామంలో కే రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో విజేతలైన జట్లకు రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కె ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఘనంగా బహుమతులు అందజేశారు. బహుమతుల మొదటి బహుమతి:15,116 ఎమ్మిగనూరు టీమ్ రెండవ బహుమతి:10,116 ఎర్రకోట సీనియర్స్ టీమ్ మూడవ బహుమతి: 5116 ఎర్రకోట జూనియర్స్ టీమ్ ఈ సందర్భంగా కె ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి క్రీడా పోటీలను నిరంతరం నిర్వహించాలి. క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేశన్న, వీరేష్, కిరణ్, శ్రీను, ఉరుకుందు, సలాం, రుద్ర, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అనంతభాబు ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

సమతా సైనిక్ దళ్ రంగయ్య



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 21

రాష్ట్రంలో సంచలనం రేపిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన కేసులో ఏ2 ముద్దాయిగా అనంతబాబు భార్యను సిబిఐ చేర్చడం ఎన్నో రోజులుగా వ్యవస్థలను మేనేజ్ చేస్తూ బాధితులకు న్యాయం జరగకుండా సమయపాలన చేస్తున్న అనంతబాబు కుటుంబానికి సిబిఐ షాక్ ఇచ్చింది. ఎమ్మెల్సీ అనంత బాబు తో పాటు ఆయన భార్యను కూడా ఏ2 ముద్దాయిగా చేర్చి చార్జిషీటును కోర్టులో దాఖలు చేసింది. దళితుల సామాజిక న్యాయం కోసం ఈ కేసును కూటమి ప్రభుత్వం ఛాలెంజ్గా తీసుకోవడం పట్ల దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇప్పటికే అనంత బాబు భార్య పరారీలో ఉన్న ముందస్తు బెయిల్ కి అప్లై చేసుకున్న చట్టం నుండి తప్పించుకోలేరు అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య హెచ్చరించారు. గతం వైసీపీ ప్రభుత్వం లో విజయవాడ కేంద్రం గా సుబ్రహ్మణ్యం కుటుంబం కి అండగా భారీ ఎత్తున ఉద్యమం నడిపిన సమతా సైనికులపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన సుబ్రహ్మణ్యం కుటుంబం కి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉన్నాం అని తెలిపారు.అనంతబాబు లాంటి రౌడీషీటర్లను వెంటబెట్టుకుని తిరిగి వైసీపీ అధినేత వై యస్ జగన్మోహన్ రెడ్డి దళితులను అణిచివేయాలని చూస్తే దళితులే వైసీపీ పార్టీ ని ప్రతిపక్షం లేకుండా అనిచివేశారని ఇప్పటికైనా దళితులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎమ్మెల్సీ అనంతబాబును పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ఇక వైసిపి పార్టీ రాష్ట్రంలో కనుమరుగైనట్టేనని సమతా సైనికులు రంగయ్య హెచ్చరించారు. సుబ్రహ్మణ్యం కుటుంబానికి కూటమి ప్రభుత్వంలో తప్పక న్యాయం జరుగుతుందని రంగయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో సమతా సైనికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానాలు

కేసముద్రం, ఫిబ్రవరి 21



కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్మన్ డా. అల్లం రమ నాగేశ్వర్ లను శనివారం కల్వల గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కొంతం స్వరూప శ్రీనివాస్ లు శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేసి, మున్సిపల్ పరిధిలోని ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఆకాక్షించారు.

# టీపీసీసీ బాధ్యతలు స్వీకరించినప్పుడు పార్టీ పరిస్థితి క్లిష్టం

-డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం

-భిన్నాభిప్రాయాలకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని వ్యాఖ్య

-కష్టపడి పనిచేసిన వారికి అవకాశాలు ఖాయం

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత ఎదురైనా, నేతలందరినీ కలిసి తన ఆలోచనలను వివరించి వారిని ఒప్పించానని గుర్తుచేశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలను వ్యక్తపరచడానికి ఎప్పటి నుంచో స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్‌లో లేదన్నారు. అంతర్గత విభేదాలు పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేస్తాయని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. తెలంగాణలో పార్టీ పునరుద్ధరణ అందరి కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షులుగా కృషి చేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీ అవకాశాలు కల్పించామని తెలిపారు. మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చినట్లు వెల్లడించారు. పార్టీలో పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. మెరిట్ ఆధారంగానే అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని, దాన్ని దుర్వినియోగం చేయకూడదని హితవు పలికారు.



ప్రతిభ కనబరిస్తే ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి పదవులు కూడా సాధ్యమని అన్నారు. నాయకులు ప్రజల్లో ఉండాలని సూచిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రాహుల్ గాంధీ పాదయాత్రలను ప్రస్తావించారు. దేశం కోసం త్యాగాలు చేసిన మోతీలాల్ నెహ్రూ, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను స్మరించారు.

# నా బాల్యస్మృతులే.. 90 కిడ్ మ్యూజింగ్స్

పల్లె వెలుగు ఫిబ్రవరి 21

నీళ్ల దోపిడి చూసి పదమూడేళ్ల ప్రాయంలోనే ఆ కుర్రాడు చలించిపోయాడు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని చదువుతూ పోరాటం చేసిండు. ఒకవైపు ఉద్యమం చేస్తూనే మరోవైపు సాహిత్యంపై మక్కువ పెంచుకున్నాడు. కనిపించిన ప్రతి పుస్తకం చదివాడు.నీళ్ల దోపిడి చూసి పదమూడేళ్ల ప్రాయంలోనే ఆ కుర్రాడు చలించిపోయాడు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని చదువుతూ పోరాటం చేసిండు. ఒకవైపు ఉద్యమం చేస్తూనే మరోవైపు సాహిత్యంపై మక్కువ పెంచుకున్నాడు. కనిపించిన ప్రతి పుస్తకం చదివాడు. కట్ చేస్తేడ సినిమాల్లో తేలాడు ఏవీ అరవింద్. ఒకవైపు సినిమాలకు పనిచేస్తూనే మరోవైపు తన బాల్య స్మృతులను '90ం కిడ్ మ్యూజింగ్స్' పేరుతో అక్షరీకరించిన యువ రచయిత బతుకమ్మతో ముచ్చటించాడు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనేడతెలంగాణ ప్రత్యేకతలు. నేను పనిచేసిన ఇద్దరు డైరెక్టర్ల ఆలోచనలూ సమాజానికి దగ్గరగా ఉన్నాయి. అనుదీప్‌తో పనిచేసినప్పుడు ఒక సబ్జెక్ట్‌ను కాగితం మీదికి ఎలా తీసుకురావాలన్నది నేర్చుకున్నా. శేఖర్ సార్ దగ్గర పనిచేసినప్పుడు ఆ పేపర్ మీదున్న సబ్జెక్ట్‌ను సామాజిక బాధ్యతతో ఎలా చూపించాలో పసిగట్టాను. ఒకరి దగ్గర రైటర్‌గా, మరొకరి దగ్గర డైరెక్షన్ చేస్తూ సినిమా గురించి తెలుసుకున్నా. మాది నల్లగొండ జిల్లాలోని బోజ్యా తండా అయినా బతుకుదెరువు కోసం దేవరకొండ సమీపంలోని మేడారానికి వలస వచ్చాం. అమ్మ అంజమ్మ, నాన్న వెంకటయ్య ఇద్దరూ కూలీపనులు చేస్తూ నన్ను, మా అక్కను చదివించారు. వాళ్ల రెక్కల కష్టం నాకు తెలుసు. అందుకే అమ్మానాన్న పేర్లలోని మొదటి అక్షరాలను నా ఇంటిపేరుగా పెట్టుకొని ఏవీ అరవింద్ అయ్యాను. పేద కుటుంబం కావడంతో సంక్షేమ హాస్టల్‌లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలోనే చదువుకున్నా. హాస్టల్‌లో ఉండటంతో నాకు పుస్తకాలు చదవడం అలవాటైంది. ఆ ప్రభావంతో నేను తొమ్మిదో తరగతిలో ఉండగానే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నా. మాది కృష్ణానది పరివాహక ప్రాంతం కావడంతో సాగర్ నీళ్ల కోసం పడే గోసలు, ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని దగ్గర్నుంచి చూశాను. తెలంగాణ వస్తే మా తాండా జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆ వయసులోనే కలలు కన్నాను. రాష్ట్ర సాధన సమరంలో పసి వయసులోనే చురుగ్గా పాల్గొన్నా అలా మొదలైంది.. చిన్నతనంలోనే పెద్దవాళ్లతో కలిసి మిర్యాలగూడ, హాలియా రోడ్లపై రాస్తారోకోలు నిర్వహించాం. మిలియన్ మార్చ్, ఓయూ దీక్షలకు హాజరయ్యా. ఉద్యమంలో పాల్గొంటూనే సామాజిక అంశాలపై వ్యాసాలు రాశా. ఎన్నో వ్యాసాలు నమస్తే తెలంగాణలో ప్రచురితమయ్యాయి. డిగ్రీ తర్వాత హైదరాబాద్‌కొచ్చి ఎంసీజే పూర్తి చేశా. రీడింగ్ క్లబ్‌లకు వెళ్తుండేవాణ్ని. అక్కడే దర్శకుడు కేవీ అనుదీప్‌తో పరిచయమైంది. తన టీంలో రైటర్‌గా అవకాశం ఇవ్వడంతో ప్రిన్స్ మూవీలో పనిచేశా. తర్వాత శేఖర్ కమ్ముల టీం నుంచి ఫోన్ రావడంతో వాళ్ల టీంలో చేరా. 'కుబేరా'కు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో అప్రెంటిస్‌గా చేరి చీఫ్ అసోసియేటివ్ డైరెక్టర్ దాకా ఎదిగా. శేఖర్ గారు నన్ను జూనియర్‌లా కాకుండా ఒక కొలీగ్‌లాగా ఆదరించారు. పెద్ద సినిమా కావడంతో చేతినిండా పని ఉండేది. అవిశ్రాంతంగా పనిచేస్తూ 18 గంటలు బిజీగా ఉండేవాళ్లం. ఆ సినిమా విడుదలయ్యే వరకు చాలా మంది నన్ను అపనమ్మకంతో చూశారు. 'సినిమాల్లోకి వెళ్లాడు.. ఏమైపోతాడో' అని అనుకునేవాళ్లు. కుబేర చూసిన తరువాత వాళ్లందరికి నా మీద ఓ నమ్మకం కలిగింది. నా బాల్యాన్ని నెమరేసుకున్నా.. మాక్సిం గోర్కీ రాసిన 'నా బాల్యం', నామిని సుబ్రహ్మణ్యం 'మిట్టూరోడి కథలు' చదివిన తరువాత నాకో ఆలోచన తట్టింది. నా బాల్యంలోనూ ఇలాంటి స్మృతులే ఉన్నాయి కదా!.. వాటిని పుస్తక రూపంలోకి తేవాలనుకున్నా. చిన్ననాటి జ్ఞాపకాలన్నీ నెమరేసుకుంటూ '90ం కిడ్ మ్యూజింగ్స్' పేరుతో



రాయడం మొదలుపెట్టా. ఇటీవలే ఆ పుస్తకాన్ని ఆవిష్కరించా. మొదటిసారి తండాలో రోడ్డు, తండాలో తొలి కలర్ టీవిడ ఇలాంటి అరుదైన అనుభూతులెన్నో ఇందులో పొందుపరిచా. 'జీవితం ఎప్పుడు వ్యక్తిగతం కాదని, సమూహం నుంచి రాజకీయం వరకు చేరిందని' సిద్ధాంతపరమైన ఆలోచనలు కలిగిన ఓల్గా గారితో ఈ పుస్తకానికి ముందుమాట రాయించా. 'ఈ నేపథ్యంలోంచి వచ్చినవాళ్లు సినిమా ఇండస్ట్రీకి అవసరమని' పుస్తకావిష్కరణకు వచ్చిన శేఖర్ సార్ కితాబిచ్చారు. అక్కడికి వెళ్లి చదువుతా.. చాలా పుస్తకాలు చదివినా కూడా ఇప్పటివరకు నన్ను ప్రభావితం చేసిన పుస్తకాల్లో ప్రజల మనిషి, మహా ప్రస్థానం, గోర్కి అమ్మ నవల, మాలపల్లి, మోహనరాగం, అల్లం రాజయ్య కథలు అగ్రస్థానంలో ఉన్నాయి. చదవడంలో కూడా వినూత్నంగా ఆలోచిస్తుంటా. ఆ పుస్తకంలోని ప్రదేశాలకు వెళ్లి అక్కడే కూర్చొని వాటిని చూస్తూ చదువుతుంటా. అలా కోస్టల్ కర్ణాటక, ఉడుపి లాంటి ప్రదేశాలకు వెళ్లొచ్చా. చూసిన ప్రదేశాలను దాచుకునేందుకు ఫొటోలు తీయడం నేర్చుకున్నా. నేను ఎక్కడికెళ్లినా కెమెరాను తీసుకెళ్తుంటా. ప్రస్తుతం సినిమాల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి. మళ్లీ శేఖర్‌గారితో పనిచేయాలని స్క్రిప్ట్ రాసుకుంటున్నా. కుబేర, బలగం లాంటి సామాజిక చిత్రాలు తీయాలన్నదే నా లక్ష్యం.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 21

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో పరిశుభ్రమైన మరియు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా "స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. మొదటగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో సమావేశమై, వారి పని విధానం, వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ, బార్‌కోడ్ విధానంలో వ్యర్థాల ట్రాకింగ్ అమలు, బయోమెడికల్ వ్యర్థాల వేరు చేయడం మరియు సక్రమ పారవేసే విధానాలు కచ్చితంగా పాటిస్తున్నారో లేదో పరిశీలించారు. నూతనంగా







ఏర్పాటుచేసిన ఆపరేషన్ థియేటర్లు మరియు పోస్ట్ ఆపరేటివ్ గదులను ప్రారంభించారు. ఆపరేషన్ సౌకర్యాలు, మెడిసిన్ రూమ్, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి మరియు శిశు సంరక్షణ వార్డులు, నిర్మాణంలో ఉన్న ఆయుర్వేద కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ (ఎఱజ) సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆసుపత్రి మౌలిక సదుపాయాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, హెచ్‌డీసీ సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్న మళ్లీ అదే పాట పాడతారు

**పల్లె వెలుగు ఫిబ్రవరి 21**

అధికారంలో ఉన్న పార్టీలు ఉపఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలవటం సర్వసాధారణమే తప్ప కొత్తది కాదు. అది 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగింది. మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఇక కాంగ్రెస్, బీజేపీలు అదే పాట మళ్లీ పాడతాయి. బీఆర్ఎస్ పని అయిపోయిందని, కారు షెడ్డుకు వెళ్లిందని, ఆ పార్టీకి సమాధి కట్టామని, పోటీలు తమ ఇద్దరి మధ్య మాత్రమేనని, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని, ప్రాంతీయ పార్టీలకు భవిష్యత్తు లేదని, కేసీఆర్ పాలనలో తెలంగాణ సర్వనాశనమైందని. ఈ యుగళ గీతం ప్రతి ఎన్నిక తర్వాత వినిపిస్తున్నదే. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత రెండేండ్లు గడిచిపోయినా అవే మాటలు మళ్లీ మళ్లీ మాట్లాడవలసిన పరిస్థితి ఎందుకున్నదనేది వారికి బాగా తెలుసు. తెలంగాణ అస్తిత్వం, దానికి ప్రాతినిధ్యం వహించే బీఆర్ఎస్ చిరంజీవమైనవి. అధికారంలో ఉన్న పార్టీలు ఉపఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలవటం సర్వసాధారణమే తప్ప కొత్తది కాదు. అది 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగింది. అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ లేదా టీడీపీ పాలించినప్పుడు జరిగింది. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల రికార్డు కూడా అదే. ఆ విధమైన అవగాహన ఎప్పుడూ ఉన్నదే గనుక ఇక్కడ ఇటీవలి పంచాయతీ ఎన్నికల్లో గానీ, ఇప్పటి మున్సిపల్ ఎన్నికల్లో గానీ కాంగ్రెస్ కన్నా బీఆర్ఎస్‌కు ఎక్కువ స్థానాలు రాగలవని ఎవరూ భావించి ఉండరు. అందువల్ల, ఈ విధమైన ఫలితాల్లో అనూహ్యం, ఆశ్చర్యం ఏవీ లేవు. ఈ పరిస్థితుల్లో అధికార పక్షం గానీ, ప్రధాన ప్రతిపక్షం గానీ, ఇతర ప్రతిపక్షాలు గానీ ఎందుకోసం ప్రయత్నిస్తాయి? తమ అధిక్యతను వీలైనంత నిలబెట్టుకోవాలని ప్రతపక్షాలు, గతం కన్నా పెరిగినట్టు నిరూపించుకోవాలని అధికార పక్షం ప్రయత్నిస్తుంది. అందుకోసం తన చేతిలో గల అధికారాన్ని, యంత్రాంగాన్ని, అధికారం కారణంగా తేలికగా సమకూర్చుకోగల ఆర్థికాది వనరులను, తామైతేనే పనులు చేసి పెట్టగలమని ప్రజలను ఒత్తిడి చేయగల శక్తిని ఉపయోగిస్తుంది. ప్రతిపక్షాలకు ఈ సాధనాలేవీ ఉండవు. తమ సైద్ధాంతిక బలాలు ఉంటే అవి, పార్టీ యంత్రాంగ బలాలూ వినియోగంలోకి వస్తాయి. అదేవిధంగా తమ నాయకత్వాలకు ఉండే ప్రజాదరణలు, తమ పరిపాలనలో చేసిన మంచి పనులు ఉపయోగపడతాయి. అదే సమయంలో ఒకటి గుర్తుంచుకోవాలి. ఓటర్లకు సంబంధించి తక్షణ పరిగణనలు, దీర్ఘకాలిక పరిగణనలు అని రెండుంటాయి. వాటిలో ప్రస్తుతం అధికారంలో ఉన్నవారి నుంచి ఎదురయ్యే పరిస్థితులు, వారు చేయగలమనే లాభాలు, డబ్బు పంపిణీ, ఇతర ఒత్తిడులు అనే తక్షణ పరిగణనలది పైచేయి అవుతుంది. అది ఎక్కడైనా సహజమే. ఎందుకంటే ఓటర్లకు తక్షణ జీవితాలు, వాటితో ముడిపడిన పరిస్థితులు ఉంటాయి. ప్రతిపక్షాలకు ఇటువంటి తక్షణ సానుకూలతలు ఏవీ ఉండవు. కనుక తమ మంచి పనులు వగైరా దీర్ఘకాలిక సానుకూలతలది వెనుక పీట అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు,అసెంబ్లీ ఎన్నికలకు మధ్య కీలకమైన తేడా ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలు ఐదేండ్లపాటు రాష్ట్రంలో ప్రభుత్వాధికారాన్ని నిర్ణయిస్తాయి. స్థానిక ఎన్నికలు అట్లా కాదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అటువంటి తేడా అన్నది ఓటింగ్‌కు సంబంధించి ఓటర్ల అలోచనలను, నిర్ణయాలను ప్రభావితం చేస్తుందన్నది కూడా అందరికీ తెలిసిన విషయమే తప్ప ఇక్కడ కొత్తగా కనుగొంటున్నది కాదు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో, ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో అదే జరిగింది. అంతకుమించిన విశేషమేమీ లేదు. ఇక ఈ తరహా ఎన్నికల్లో ప్రతిపక్షాల లక్ష్యం ఏమవుతుంది? తమ ఓట్ బేస్‌ను నిలబెట్టుకోవటం అన్నింటికన్నా ప్రధానం. అధికారపక్షం తమ వైఫల్యాల వల్ల ఓటర్లను ఏ మేరకైనా కోల్పోయి ఉంటే వారిని వీలైనంత వరకు తమవైపు ఆకర్షించటం. ఈ రెండింటిని బట్టి ఓట్లు, సీట్లలో తేడాలు కనిపిస్తాయి. అవి, అసెంబ్లీ వంటి తదుపరి ఎన్నికలకు సూచన అవుతాయి. ఈ విధంగా మౌలికమైన సూత్రీకరణల తర్వాత, ప్రస్తుత మున్సిపల్ ఫలితాలను గమనిద్దాము. మున్సిపాలిటీలు 116ను తీసుకుంటే కాంగ్రెస్ 66, బీఆర్ఎస్ 13, ఇతరులు ఒకటి గెలువగా, 36లో ఎవరికీ అధికృత రాలేదు. బీజేపీ ఒక్కటి కూడా తెచ్చుకోలేదు. కార్పొరేషన్లు ఏడింటిలో కాంగ్రెస్ మూడు గెలువగా నాలుగు హంగ్ అయ్యాయి. ఈ విషయంలో కొంత స్పష్టత రావాలంటే బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో పోల్చి చూడాలి. దానిని బట్టి రెండు పార్టీల మధ్య ఎవరి ప్రజాదరణ ఎంతో అర్థమవుతుంది. ఆ ప్రకారం, మున్సిపాలిటీల సంఖ్య ఇపుడు 116 కాగా, పోయినసారి 120. ఈ సారి కాంగ్రెస్ 66,




బీఆర్ఎస్ 13 గెలువగా, పోయినసారి కాంగ్రెస్ 4, బీఆర్ఎస్ 112 గెలిచాయి. బీజేపీకి పోయినసారి 2, ఈ సారి సున్నా. హంగ్ అయినవి పోయినసారి 2 కాగా, ఈ సారి 36. ఈ స్థూలమైన లెక్కలను బట్టి, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ స్థాయిలో గెలిచిందో, ఇపుడు అధికారంలో గల కాంగ్రెస్‌కు లభించిన విజయాలు ఏమిటో స్పష్టంగా తెలుస్తుంది. ఇక తక్కిన వివరాలన్నీ ఇందుకు లోబడి ఉండేవే. ఎవరు ఎక్కడ గెలిచారు, ఎంత ఆధిక్యతలు, ఎక్కడ ఓడారు, ఎంత తేడాతో అనే వివరణలు, వాటిపై భాష్యాలు అన్నీ ఈ పరిధిలోకి వచ్చేవే. ఎప్పుడైనా, ఎక్కడైనా చివరి గీటురాళ్లు ఇటువంటి అంకెలే కదా. వీటితోపాటు ఓటింగ్ శాతాలు కూడా ముఖ్యమే. ఈ మాట అందరి కన్నా బీజేపీ వారికి బాగా తెలుసు. వారికి 1984 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 2 సీట్లు వచ్చినపుడు అద్వానీ అన్నదేమిటి? సీట్లు ఎట్లున్నా 7.4 శాతం ఓట్లతో కాంగ్రెస్ తర్వాతి రెండో స్థానం తమదేనని, భవిష్యత్తు కూడా తమదేనన్నారు. తర్వాత కాలంలో ఏమి జరిగిందో తెలిసిందే. అందువల్ల, పంచాయతీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఎంతెంత చేసినా, గెలిచినా, ఆ విజయాలు పరిమితంగానే ఉండటం కనిపిస్తూనే ఉన్నది. అట్లా కానట్టయితే, హంగ్ మున్సిపాలిటీల సంఖ్య బీఆర్ఎస్ కాలపు 2 నుంచి ఇప్పుడు కాంగ్రెస్ కాలపు 36కు (18 రెట్లు) పెరిగి ఉండేది ఎంత మాత్రం కాదు. బీఆర్ఎస్ గెలుపు శాతం 2020లో 93.33 కాగా, ఇపుడు కాంగ్రెస్ గెలుపు శాతం 56.9కి పరిమతమయ్యేది కాదు. ఇటువంటి లెక్కలు ఇంకా అనేకం చెప్పవచ్చు కానీ అవసరం లేదు. పైకి ఏమి మాట్లాడినా వాస్తవస్థితి ఏమిటో అన్ని పార్టీలు అంతర్గతంగా అర్థం చేసుకోగలవు. సామాన్య ప్రజలకు వెంటనే తెలియరాకపోవచ్చు గానీ, కొద్దిగా ప్రయత్నిస్తే కష్టం కాదు. అంత కన్నా ముఖ్యంగా, క్షేత్రస్థాయిలో నివసిస్తూ అన్నీ గమనిస్తున్నందున వారు మన కన్నా ఎక్కువ చెప్పగలరు. ఇప్పుడు రాజకీయాల విషయానికి వస్తే, పైన ఒక మాట చెప్పు కున్నాము. కాంగ్రెస్, బీజేపీలు పాడే పాటల గురించి. తాము ఆశిస్తున్నట్టు బీఆర్ఎస్ అధ్యాయమేమీ ముగిసిపోలేదని వారిద్దరికి బాగా తెలుసు. అది ముగిసేది కాదని కూడా వారికీ తెలుసు. ముగియాలన్నది వారిద్దరి ప్రగాఢమైన కోరిక మాత్రమే. ఎందుకోసం? కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ వెన్నాడే సింహస్వప్నం వంటిది. రాజకీయ పండితులు చెప్పే లెక్క ఒకటున్నది. రంగంలో మూడు నాలుగు పార్టీలు ఉన్నపుడు కనీసం 25 శాతం ఓటర్ల పునాది ఉండే ఏ పార్టీ అయినా ఎపుడైనా అధికారానికి రావచ్చు. బీఆర్ఎస్ పునాది ఎల్లప్పుడు 35 శాతానికి తగ్గకుండా ఉన్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో తేడా రెండు శాతం కన్నా తక్కువే. ఆ తేడాలు కొద్ది అటు ఇటుగా కొనసాగుతునే ఉన్నాయి. లేనట్టయితే కాంగ్రెస్ ఇంతగా భయపడి కలవరింత పాటలు పాడాల్సిన అవసరం లేదు. తర్వాత తెలంగాణ పాలనలో మార్పు వచ్చింది. ఇప్పుడు వలస బస్సులు ఆగిపోయాయి. 28. తెలంగాణ నిధులతో నిర్మించిన కిన్నెరసాని ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలోని నిరుపేద ఆదివాసీలకు ఎప్పుడూ ఉపయోగపడలేదు. అక్కడి నుంచి ధవళేశ్వరం ఆయకట్టు కింది ఆంధ్రా ప్రాంత భూముల్లో రెండో పంట కోసం 60 ఏండ్లు ఉపయోగపడింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలు వారి ప్రాంత నాయకుల ద్వారా బాగా లాభపడ్డారు. ఇది కాంగ్రెస్ 28వ తప్పు. ప్రాజెక్టులు, ఉద్యోగాలలో వలస పాలకులు చేసిన లెక్కలేనన్ని మోసాల్లో కొన్నింటిని మాత్రమే చూశాండ ఇది వరకు వ్యాసాల్లో. మసిపూసి మా రేడు కాయ చేసి, నీళ్లు, నియామకాల విషయంలోనే అంత మోసం చేసిన వారికి మిగులు నిధు లు తరలించటం కష్టమా? ఆదాయం వారి చేతి లో, లెక్కలు వారి చేతిలో! ఫజల్ అలీ కమిషన్ నివేదికలో ముఖ్యంగా పేర్కొన్న విషయం మిగు లు నిధులు. ఎందుకంటే, విలీన ఆలోచనే మసిపూయడంగా కనిపించింది న్యాయమూర్తి ఫజల్ అలీకి. డబ్బు చాలక వాపిరిగొట్టు ముఖంవాడు అలమటిస్తుంటే, ఆ డబ్బు వాడి ముందు పెడితే అప్పనంగా కొట్టేయకుండా ఉంటాడా? అలా దొంగలకు తాళాలిచ్చినట్టయింది తెలంగాణలో.తెలంగాణకు చెందాల్సిన నీళ్లను చాలా సమైక్య ప్రభుత్వం తక్కువగా తీసుకునేటప్పటికీ, ఆ నీటిని మహారాష్ట్రకు, కర్నాటకకు కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. అయినా కూడా ఈ వలస ముఖ్యమంత్రులు నోరు విప్పలేదు. వేరేవాళ్లు బాగుపడవచ్చు, కానీ తెలంగాణ మాత్రం కూలిపోవాలి, ఎడారిగా మారాలి అనీ అలాగే మార్చారు కూడా! ఇది 25వ తప్పు. 26. ఉభయ ప్రాంతాలకు అవసరమున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో కూడా తెలంగాణకు చాలా అన్యాయం జరిగింది. మొదట అనుకున్న ప్రాజెక్టు ఏలేశ్వరం దగ్గరైతే, తన ప్రాంతానికి ఎక్కువ లాభం చేకూరాలని ఇంకో ఆంధ్రుడు కేఎల్ రావు ఆ ప్రాజెక్టును బాగా కిందికి నందికొండ వద్దకు జరిపారు. నందికొండ వద్ద నిర్మిస్తే నష్టం జరుగుతుందని తెలంగాణ వారికి తెలిసినా నిస్సహాయులైపోయారు. నెహ్రూ ఒప్పుకోవడంతో ఆయనే శంకుస్థాపన కూడా చేశారు. దాని వల్ల కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే వరకు అంటే, 1954 నుంచి 2014 వరకు దాదాపు ఆరు దశాబ్దాలు ఫ్లోరైడ్ భూతం నల్లగొండ వాసుల ఆరోగ్యాన్ని తినేసింది. ఇది వలస నాయకులు చేసిన క్షమించరాని నేరం. ఇది 26వ తప్పు. అంతేకాక ఈ ప్రాజెక్టులో నిపుణులు నిర్దేశించినట్టు కాకుండా తెలంగాణ ప్రాంత ఆయకట్టును తగ్గించి ఆంధ్రా ఆయకట్టు పెంచారు. దీనికి కాల్వను కేఎల్ రావు మళ్లించాడు. కానీ, ఖర్చు మాత్రం రెండు ప్రాంతాలకు సమంగా పంచారు. ఈ పాపంలో మోసం, నైతిక విలువల హననం కూడా కలిశాయి. 27. వలస పాలకుల వివక్ష తెలంగాణ జిల్లాలను సంక్షోభంలో పడేసింది. అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను ఆపేయడంతో పాలమూరు జిల్లా ఎండిపోయింది. రైతుల్లో ఎక్కువ శాతం ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు కూలీ పనుల కోసం వలసపోయారు. కృష్ణా నదీ జలాలు రాయలసీమకు ఎక్కువగా తరలించాలని వలస వంచకులు ఈ ప్రాజెక్టులను నిలిపివేశారు. దాంతో 2014 వరకు రోజూ రాత్రి పూటకు 3 బస్సుల నిండా ఆ జిల్లా వాసులు ఇతర రాష్ట్రాలకు వలసపోయారు. ఇది మూడు తరాల వారిని హింసపెట్టిన వలస పాలకుల 27వ తప్పు. 2014 తర్వాత తెలంగాణ పాలనలో మార్పు వచ్చింది. ఇప్పుడు వలస బస్సులు ఆగిపోయాయి. 28. నిజాం రాజులు ప్రజలకు అత్యవసరమైన వ్యవసాయం పట్ల ఎంత శ్రద్ధ తీసుకున్నారంటే 1867 నాటికే ఏటా బడ్జెట్‌లో రూ.2 లక్షలు నీటిపారుదల రంగానికి కేటాయించేవారు. రోస్ అలెన్ అనే బ్రిటిష్ ఇంజినీర్, నీటిపారుదలరంగ నిపుణుడిని చీఫ్ ఇంజినీర్‌గా నియమించారు 1897లో. స్థానిక సంస్థల ఎన్నికలకు,అసెంబ్లీ ఎన్నికలకు మధ్య కీలకమైన తేడా ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలు ఐదేండ్లపాటు రాష్ట్రంలో ప్రభుత్వాధికారాన్ని నిర్ణయిస్తాయి. స్థానిక ఎన్నికలు అట్లా కాదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అటువంటి తేడా అన్నది ఓటింగ్‌కు సంబంధించి ఓటర్ల అలోచనలను, నిర్ణయాలను ప్రభావితం చేస్తుందన్నది కూడా అందరికీ తెలిసిన విషయమే తప్ప ఇక్కడ కొత్తగా కనుగొంటున్నది కాదు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో, ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో అదే జరిగింది. అంతకుమించిన విశేషమేమీ లేదు. ఇక ఈ తరహా ఎన్నికల్లో ప్రతిపక్షాల లక్ష్యం ఏమవుతుంది? తమ ఓట్ బేస్‌ను నిలబెట్టుకోవటం అన్నింటికన్నా ప్రధానం. అధికారపక్షం తమ వైఫల్యాల వల్ల ఓటర్లను ఏ మేరకైనా కోల్పోయి ఉంటే వారిని వీలైనంత వరకు తమవైపు ఆకర్షించటం. ఈ రెండింటిని బట్టి ఓట్లు, సీట్లలో తేడాలు కనిపిస్తాయి. అవి, అసెంబ్లీ వంటి తదుపరి ఎన్నికలకు సూచన అవుతాయి. ఈ విధంగా మౌలికమైన సూత్రీకరణల తర్వాత, ప్రస్తుత మున్సిపల్ ఫలితాలను గమనిద్దాము. మున్సిపాలిటీలు 116ను తీసుకుంటే కాంగ్రెస్ 66, బీఆర్ఎస్ 13, ఇతరులు ఒకటి గెలువగా, 36లో ఎవరికీ అధికృత రాలేదు. బీజేపీ ఒక్కటి కూడా తెచ్చుకోలేదు. కార్పొరేషన్లు ఏడింటిలో కాంగ్రెస్ మూడు గెలువగా నాలుగు హంగ్ అయ్యాయి. ఈ విషయంలో కొంత స్పష్టత రావాలంటే బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో పోల్చి చూడాలి. దానిని బట్టి రెండు పార్టీల మధ్య ఎవరి ప్రజాదరణ ఎంతో అర్థమవుతుంది. ఈ రంగం గురించి ఇంత శ్రద్ధ తీసుకున్న నిజాంకు వ్యతిరేకంగా పోట్లాడిన కమ్యూనిస్టులకు ఆంధ్రా కుటిలత్వాలు కండ్లబడలేదు. ఏ ఒక్కరోజూ, ఏ ఒక్క అన్యాయాన్నీ ఎదుర్కోవటానికి పోరాటం చేయలేదు.. అప్పుడప్పుడు మాటలు తప్ప. ఆ పార్టీకి కూడా, కాంగ్రెస్‌తోపాటు మంగళం పాడాలి తెలంగాణ ప్రజలు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి వరకు సీఎం రేవంత్, ఆయన బృందం నిరంతర బృంద గానం చేయటం ఏ మానసిక స్థితికి సంకేతం? బీజేపీ పాడే ఇదే పాట మరింత ఆసక్తికరం. కనీసం ఒక్క మున్సిపాలిటీలో అయినా గెలవలేకపోవటం ఎందువల్ల? బీఆర్ఎస్ తమను ఎక్కడ అసెంబ్లీ ఎన్నికల నాటికి దాటిపోతుందో అన్నది కాంగ్రెస్ భయం కాగా, ఆ పార్టీ తమకు అడ్డంకిగా ఉన్నంత కాలం ముందుకు పోలేమన్నది బీజేపీ భయం. అందువల్ల ఇరువురూ కలిసి బీఆర్ఎస్ పని అయిపోయిందని యుగళ గీతాలు ఆగకుండా ఆలపిస్తుంటారు. ఇది ఇప్పటికే ప్రజలకు అర్థమైపోయింది.

## బోడగుట్ట తండా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన కాంప్లెక్స్ హెచ్ఎం బండారు నరేందర్**



**కేసముద్రం, ఫిబ్రవరి 21**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైన అంశం స్వయం పాలన అని కల్వల కాంప్లెక్స్ హెచ్ఎం బండారు నరేందర్ అన్నారు. మండలం లోని పీక్ల తండా శివారు ఎంపీపీఎస్ బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి బండారు నరేందర్ మాట్లాడుతూ స్వయం పరిపాలన అంటే మనం మన పనులను మనమే బాధ్యతగా నిర్వహించుకోవడమన్నారు ఇది ప్రతి వ్యక్తి తన బాధ్యతలను తెలుసుకుని, సమాజ అభివృద్ధికి కృషి చేయడం స్వయం పరిపాలన యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ దినోత్సవం ద్వారా మనం విద్యార్థులకు నాయకత్వ గుణాలు, క్రమశిక్షణ, బాధ్యతాభావం వంటి విలువలను నేర్పించ బడతాయన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషిస్తూ తరగతులను నిర్వహించడం ద్వారా నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారు అన్నారు. విద్యార్థులు స్వయంగా పాఠాలు చెప్పడం, సమయపాలన పాటించడం, ఇతరులను గౌరవించడం వంటి అంశాలు నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలన్నారు. అలాగే, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, పాటలు, నృత్యాలు, ప్రసంగాలు వంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తున్నాయని, ఇవి మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. మనం నేర్చుకున్న విలువలను జీవితంలో అమలు చేస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమ బహుమతులను గనె పావన అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డివి రమణ, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, బహుమతి దాత గనె పావన, ఉపాధ్యాయులు గుగులోతు మైబు, గుగులోత్ శిరీష, గుగులోతు నీల, బానోతు పద్మ, నేటి ఎంఈఓ జి మనీష్, నేటి హెచ్ఎం, జి.వసంత, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కుమ్మెర గ్రామ సంఘటన అమానవీయ ఘటన

**ఖండించిన బాలాపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడాల వెంకటేష్**

**రివెల్దండ ఫిబ్రవరి 21 పల్లె వెలుగు దినపత్రిక:**



నాగర్ కర్నూల్ జిల్లాలోని కొమ్మెర గ్రామంలో పసికందుపై జరిగిన దాడి అమానవీర సంఘటన అని ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఉపాధ్యక్షుడు పడాల వెంకటేష్ మండిపడ్డారు. తెలుగు వచ్చా ఘర్షణ అనే పద్యంలో పసికార్డుపై దాడి చేయడం కుటుంబ సభ్యులను గ్రహించలకు గురి చేయడం గురిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిషేధించడం కొరకు ఉన్నదే.. కానీ దానిని ఎవరు పాటించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాకలి రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంపై, శ్రీనివాస్ రెడ్డి కుటుంబం రాళ్లతో దాడికి దిగిన ఘటన తన హృదయాన్ని కలసి వేసిందని ఆవేదన చెందారు. దాడికి పాల్పడి పసిపాప మృతికి కారణమైన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఏసీబీ వలలో మున్సిపల్ అధికారి



మున్సిపల్ అధికారి ఏసీబీకి చిక్కాడు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ జోన్ చింతల్ సర్కిల్ పరిధి భగత్‌సింగ్‌నగర్ నివాసి నాలుగైదేండ్ల క్రితం ఇల్లు కొనుగోలు చేశాడు. ఇంటికి ఆస్తిపన్ను అసెస్‌మెంట్, పాత యజమాని పేరు మీద ఉన్న ప్రాపర్టీని తన పేరుమీదకు మార్చుకోవడానికి మ్యుటేషన్ దరఖాస్తు చేసుకున్నాడు. చింతల్ సర్కిల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వహీద్‌ను సంప్రదించగా రూ.2.70 లక్షల పన్ను చెల్లించాల్సి ఉంటుందని నోటీసు ఇవ్వడంతో బాధితుడు కంగు తిన్నాడు. రికార్డుల్లో పేరు మార్పిడి ప్రక్రియను పూర్తి చేయడానికి బాధితుడి వద్ద రూ. లక్ష డిమాండ్ చేశాడు. బాధితుడు అంత ఇచ్చుకోలేనని ప్రాధేయపడడంతో ఒప్పందం ప్రకారం రూ.90 వేలకు బేరం కుదిరింది. ముందస్తుగా బాధితుడు రూ.10 వేలు ఇచ్చాడు. మిగిలిన మొత్తాన్ని ఇవ్వడం ఇష్టం లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు సదరు అధికారిని విచారిస్తున్నారు.

# హాలహర్వి లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 21





గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దామని ఎంపీడీవో పుల్లయ్య పేర్కొన్నారు.మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా గ్రామంలో ఈ కార్యక్రమం పై అధికారులు,ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ నిర్వహించి,విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారని ఇకపై ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్ గా జరుపుకోవాలన్నారు.ప్రతి ఇంటి నుండి వంద శాతం చెత్త సేకరణ చేయాలన్నారు.దానిలో తడి చెత్త,పొడి చెత్త వేరే చేయాలని చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే మన లక్ష్యంగా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత కావాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సందీప్,పంచాయతీ కార్యదర్శి సుజాత,ప్రధానోపాధ్యాయులు బందే నవాజ్,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, టీడీపి నాయకులు ప్రభుదాసు,నాగరాజు,జగన్నాథ్ రెడ్డి,మణి కుమార్,ఎర్రం నాయుడు,ఆనందు,ఏసేపు,హరి,బుడ్డ రంగన్న,ప్రభాకర్,కాజా,ఉపాధ్యాయులు,తిమ్మప్ప,సచివాలయ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు,పారిశుధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిలో గ్లోబల్ ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ సమ్మిట్

పల్లె వెలుగు ఫిబ్రవరి 21




పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దేందుకు అకాడమిక్–పరిశ్రమ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా గుండ్లపోచంపల్లి డివిజన్ మైసమ్మగూడలోని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం ముందుడుగు వేసింది. మల్లారెడ్డిలో గ్లోబల్ ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ సమ్మిట్. ప్రముఖ సంస్థలతో ఎంవోయూ భవిష్యత్‌లో కీలక అడుగు: ఎమ్మెల్యే మల్లారెడ్డి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దేందుకు అకాడమిక్–పరిశ్రమ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా గుండ్లపోచంపల్లి డివిజన్ మైసమ్మగూడలోని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం ముందుడుగు వేసింది. ప్రపంచ శ్రేణి సాంకేతిక, ఐటీ సంస్థల ప్రతినిధులతో విశ్వవిద్యాలయంలో వ్యూహాత్మక ఎంవోయూ చేసుకుంది. విశ్వవిద్యాలయం వేదికగా గ్లోబల్ ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించి, వివిధ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆపిల్ సంస్థ ప్రతినిధి హితేష్ షా, గూగుల్ ప్రతినిధి సిద్దార్గ్ ధల్వాడీ, కరణ్ తల్వార్, అమెజాన్ వెబ్ సిరీస్ ప్రతినిధి అభిషేక్ దే, ఐబీఎం అరుణా అజయ్‌కుమార్, ఓరాకిల్ కార్పొరేషన్ కృష్ణమూర్తి, ఇంటెల్ ఉత్తేజ్ అశోక్, అడ్వాన్స్ మెకానికల్ ప్రైవేట్ లిమిటెడ్ ధనేష్ నారాయణ్, ఏఎంఎస్ సింధు, రాజీవ్ ధావన్, టీసీఎస్ ప్రతినిధి పృథ్వీరాజ్ 20కి పైచిలుకు.. జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు గ్లోబల్ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు హాజరై, మల్లారెడ్డితో భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నారు. భవిష్యత్‌లో కీలక అడుగు.. గ్లోబల్ ఇండస్ట్రీ పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా ప్రముఖ సంస్థలతో యూనివర్సిటీ ఒప్పందం చేసుకోవడం భవిష్యత్‌లో కీలక అడుగుగా మారనుందని విశ్వవిద్యాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గ్లోబల్ ఇండిస్ట్రీ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే విద్యార్థులను పరిశ్రమలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న యూనివర్సిటీ ప్రముఖ సంస్థల భాగస్వామ్య ఒప్పందంతో ముందడుగు వేసిందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యక్షుడు డాక్టర్ భద్రారెడ్డి, కార్యదర్శి మహేందర్ రెడ్డి, ప్రో చాన్సలర్ శాలినీ రెడ్డి, డైరెక్టర్ ప్రీతిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వైస్ చాన్సలర్ వీఎస్‌కే రెడ్డి, సీటీవో శ్రీనివాస్ రెడ్డి, హెనోటిక్ గ్రూపు సీఈవో మల్లేశ్, రిజిస్ట్రార్ శ్రీనివాస రావు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నేమని సుభాష్ తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వ్యవసాయం సాంకేతికతలో సాగుకు ఉరి

పల్లె వెలుగు ఫిబ్రవరి 21

తెలంగాణలో వ్యవసాయం ఒక పోరాటంగా మారిపోయింది. ఆకాశం వైపు చూసి వర్షం కోసం ఎదురుచూడటం రైతుకు అలవాటే. కానీ, ఇప్పుడు ఒక బస్తా యూరియా కోసం చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్ వైపు దీనంగా చూడాల్సి రావడం రాష్ట్ర సాగు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఘట్టం. తెలంగాణలో వ్యవసాయం ఒక పోరాటంగా మారిపోయింది. ఆకాశం వైపు చూసి వర్షం కోసం ఎదురుచూడటం రైతుకు అలవాటే. కానీ, ఇప్పుడు ఒక బస్తా యూరియా కోసం చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్ వైపు దీనంగా చూడాల్సి రావడం రాష్ట్ర సాగు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఘట్టం. పారదర్శకత పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా బుకింగ్ యాప్' ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అన్నదాతల పాలిట యమపాశంగా మారింది. పంట తొలి దశలో అత్యంత కీలకమైన యూరియా పంపిణీలో ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాలు సాగు రంగాన్ని కుదేలు చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యా రు. వరి, మక్క వంటి పంటలు ఇప్పుడు పూత, కాత దశకు చేరుకున్నాయి. కంకి బలంగా రావాలన్నా, గింజ గట్టి పడాలన్నా ఈ సమయంలో నత్రజని (యూరియా) అందించడం తప్పనిసరి. కానీ, రైతులు ఫెర్టిలైజర్ షాపుల దగ్గరకు వెళ్తే అధికారులు, డీలర్లు 'యాప్' మంత్రం జపిస్తున్నారు. ప్రభుత్వం యూరియా పంపిణీని యాప్ పరిధిలోకి తీసుకురావడంతో, అందులో స్టాక్ ఉంటేనే బస్తా ఇవ్వాలనే నిబంధన పెట్టింది. దురదృష్టవశాత్తు కొన్ని రోజులుగా ఈ యాప్‌లలో స్టాక్ నిల్వలు 'జీరో' అని చూపిస్తున్నాయి. ఎక్కడో ఓ చోట గోడౌన్లలో బస్తాలు ఉన్నప్పటికీ, యాప్‌లో పర్మిషన్ లేదనే సాకుతో రైతులకు ఎరువులు ఇవ్వడానికి డీలర్లు నిరాకరిస్తున్నారు. ఈ జాప్యం వల్ల పంట ఎదుగుదల ఆగిపోయి, దిగుబడి గణనీయంగా తగ్గే ప్రమాదం ఉన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది రైతులకు స్మార్ట్‌ఫోన్ వాడటం తెలియదు. ఇప్పటికీ ఎంతోమంది సాధారణ ఫోన్లు వాడుతూ, కేవలం ఫోన్ కాల్స్‌కే పరిమితమయ్యే అన్నదాతలపై ఈ 'డిజిటల్ బుకింగ్' భారం మోపడం ఎంతవరకు సమంజసం? కాంగ్ పాలలు తమ అసమర్థతను దాచుకోవడానికి సాంకేతికతను ఒక సాకుగా వాడుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రతి రైతు దగ్గర స్మార్ట్‌ఫోన్ ఉంటుందని భావించడం అవివేకమే అవుతుంది. ఒకవేళ ఫోన్ ఉన్నా, సర్వర్ డౌన్ సమస్యలు, నెట్‌వర్క్ ఇబ్బందులు రైతులకు చుక్కలు చూపిస్తున్నాయి. బుకింగ్ కోసం మీ–సేవ కేంద్రాల చుట్టూ, ఇంటర్నెట్ సెంటర్ల చుట్టూ తిరగలేక రైతు తన సాగు పనులను వదులుకోవాల్సి వస్తున్నది. సామాన్యుడికి టెక్నాలజీ వెసులుబాటు కల్పించాలి కానీ, అతన్ని ఇబ్బందులపాలు చేసే సంకెళ్లుగా మారకూడదు. రైతులు ఇప్పటికే విత్తనాలు, దుక్కులు, కూలీలు, పురుగు మం దుల కోసం వేలల్లో అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. ఈ దశలో యూరియా అందకపోతే ఆ పెట్టుబడి అంతా వృథా అయ్యే దుస్థితి కనిపిస్తున్నది. చాలాచోట్ల రైతులు ఎరువుల కోసం అర్ధరాత్రి నుంచే ఫెర్టిలైజర్ షాపుల ముందు పడిగాపులు కాస్తున్నారు. ఎండలో గంటల తరబడి నిల్చున్నా, చివరకు యాప్ సమస్య అని చెప్పి ఖాళీ చేతులతో వెనక్కి పంపడం రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నది. ఇది కేవలం ఒక బస్తా ఎరువు సమస్య కాదు, ఒక కుటుంబం జీవనాధార సమస్య. ప్రభుత్వం ఈ క్లిష్ట పరిస్థితిని గమనించకుండా కేవలం డిజిటల్ లెక్కలకే పరిమితమైతే, అది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఎరువుల కోసం రోడ్లపైకి వస్తున్న రైతులను చూస్తుంటే పాలకుల పరిస్థితి చేయి దాటుతున్నదని అర్థమవుతున్నది. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం కాదు, సాగుకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించడమే అసలైన రైతు పక్షపాతమని అన్నదాతలు గుర్తు చేస్తున్నారు. ఈ అసంతృప్తి, ఆగ్రహంతో రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయం. రైతు కన్నీటిపై అధికారం నిలబడదని పాలకులు గుర్తెరగాలి. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడాలి. రైతుకు కావాల్సింది ఎరువు, యాప్‌లో అంకెలు కాదు. పాత పద్ధతిలోనే ఫెర్టిలైజర్ డీలర్ల వద్ద, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఆధార్ కార్డు ఆధారంగా నేరుగా యూరియా అందేలా చూడాలి. ప్రతి మండలం, జిల్లా కేంద్రంలో నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కొరత రాకుండా ముందుగానే అంచనా వేసి సరఫరా పెంచాలి. ప్రభుత్వ యంత్రాంగం కేవలం పర్యవేక్షణకు పరిమితమై, రైతు సహకార సంఘాల ద్వారా పంపిణీని వేగవంతం చేయాలి. రైతు కన్నీళ్లు తుడవడానికి టెక్నాలజీ ఉపయోగపడాలి కానీ, కన్నీళ్లు పెట్టించడానికి కాదని ప్రభుత్వం గ్రహించాలి. రైతన్న ఇప్పుడు ఒక చౌరస్తాలో నిలబడి ఉన్నాడు. ఒకవైపు ప్రకృతితో పోరాటం, మరోవైపు ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ సాంకేతిక అడ్డంకులు వేధిస్తున్నాయి.తెలంగాణ ప్రాంత ఆయకట్టును తగ్గించి ఆంధ్రా ఆయకట్టు పెంచారు. దీనికి కాల్వను కేఎల్ రావు మళ్లించాడు. కానీ, ఖర్చు మాత్రం రెండు ప్రాంతాలకు సమంగా పంచారు. ఈ పాపంలో మోసం, నైతిక విలువల హననం కూడా కలిశాయి. 27. వలస పాలకుల వివక్ష తెలంగాణ జిల్లాలను సంక్షోభంలో పడేసింది. అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను ఆపేయడంతో పాలమూరు జిల్లా ఎండిపోయింది. రైతుల్లో ఎక్కువ శాతం ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు కూలీ పనుల కోసం వలసపోయారు. కృష్ణా నదీ జలాలు రాయలసీమకు ఎక్కువగా తరలించాలని వలస వంచకులు ఈ ప్రాజెక్టులను నిలిపివేశారు. దాంతో 2014 వరకు రోజూ రాత్రి పూటకు 3 బస్సుల నిండా ఆ జిల్లా వాసులు ఇతర రాష్ట్రాలకు వలసపోయారు. ఇది మూడు తరాల వారిని హింసపెట్టిన వలస పాలకుల 27వ తప్పు. 2014 తర్వాత తెలంగాణ పాలనలో మార్పు వచ్చింది. ఇప్పుడు వలస బస్సులు ఆగిపోయాయి. 28. తెలంగాణ నిధులతో నిర్మించిన కిన్నెరసాని ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలోని నిరుపేద ఆదివాసీలకు ఎప్పుడూ ఉపయోగపడలేదు. అక్కడి నుంచి ధవళేశ్వరం ఆయకట్టు కింది ఆంధ్రా ప్రాంత భూముల్లో రెండో పంట కోసం 60 ఏండ్లు ఉపయోగపడింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలు వారి ప్రాంత నాయకుల ద్వారా బాగా లాభపడ్డారు. ఇది కాంగ్రెస్ 28వ తప్పు. ప్రాజెక్టులు, ఉద్యోగాలలో వలస పాలకులు చేసిన లెక్కలేనన్ని మోసాల్లో కొన్నింటిని మాత్రమే చూశాంద ఇది వరకు వ్యాసాల్లో. మసిపూసి మా రేదు కాయ చేసి, నీళ్లు, నియామకాల విషయంలోనే అంత మోసం చేసిన వారికి మిగులు నిధు లు తరలించటం



కష్టమా? ఆదాయం వారి చేతి లో, లెక్కలు వారి చేతిలో! ఫజల్ అలీ కమిషన్ నివేదికలో ముఖ్యంగా పేర్కొన్న విషయం మిగు లు నిధులు. ఎందుకంటే, విలీన ఆలోచనే మసిపూయడంగా కనిపించింది న్యాయమూర్తి ఫజల్ అలీకి. డబ్బు చాలక వాపిరిగొట్టు ముఖంవాడు అలమటిస్తుంటే, ఆ డబ్బు వాడి ముందు పెడితే అప్పనంగా కొట్టేయకుండా ఉంటాడా? అలా దొంగలకు తాళాలిచ్చినట్టయింది తెలంగాణలో.తెలంగాణకు చెందాల్సిన నీళ్లను చాలా సమైక్య ప్రభుత్వం తక్కువగా తీసుకునేటప్పటికీ, ఆ నీటిని మహారాష్ట్రకు, కర్నాటకకు కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. అయినా కూడా ఈ వలస ముఖ్యమంత్రులు నోరు విప్పలేదు. వేరేవాళ్లు బాగుపడవచ్చు, కానీ తెలంగాణ మాత్రం కూలిపోవాలి, ఎడారిగా మారాలి అనీ అలాగే మార్చారు కూడా! ఇది 25వ తప్పు. 26. ఉభయ ప్రాంతాలకు అవసరమున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో కూడా తెలంగాణకు చాలా అన్యాయం జరిగింది. మొదట అనుకున్న ప్రాజెక్టు ఏలేశ్వరం దగ్గరైతే, తన ప్రాంతానికి ఎక్కువ లాభం చేకూరాలని ఇంకో ఆంధ్రుడు కేఎల్ రావు ఆ ప్రాజెక్టును బాగా కిందికి నందికొండ వద్దకు జరిపారు. నందికొండ వద్ద నిర్మిస్తే నష్టం జరుగుతుందని తెలంగాణ వారికి తెలిసినా నిస్సహాయులైపోయారు. నెహ్రూ ఒప్పుకోవడంతో ఆయనే శంకుస్థాపన కూడా చేశారు. దాని వల్ల కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే వరకు అంటే, 1954 నుంచి 2014 వరకు దాదాపు ఆరు దశాబ్దాలు ఫ్లోరైడ్ భూతం నల్లగొండ వాసుల ఆరోగ్యాన్ని తినేసింది. ఇది వలస నాయకులు చేసిన క్షమించరాని నేరం. ఇది 26వ తప్పు. అంతేకాక ఈ ప్రాజెక్టులో నిపుణులు నిర్దేశించినట్టు కాకుండా తెలంగాణ ప్రాంత ఆయకట్టును తగ్గించి ఆంధ్రా ఆయకట్టు పెంచారు. దీనికి కాల్వను కేఎల్ రావు మళ్లించాడు. కానీ, ఖర్చు మాత్రం రెండు ప్రాంతాలకు సమంగా పంచారు. ఈ పాపంలో మోసం, నైతిక విలువల హననం కూడా కలిశాయి. 27. వలస పాలకుల వివక్ష తెలంగాణ జిల్లాలను సంక్షోభంలో పడేసింది. అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులను ఆపేయడంతో పాలమూరు జిల్లా ఎండిపోయింది. రైతుల్లో ఎక్కువ శాతం ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు కూలీ పనుల కోసం వలసపోయారు. కృష్ణా నదీ జలాలు రాయలసీమకు ఎక్కువగా తరలించాలని వలస వంచకులు ఈ ప్రాజెక్టులను నిలిపివేశారు. దాంతో 2014 వరకు రోజూ రాత్రి పూటకు 3 బస్సుల నిండా ఆ జిల్లా వాసులు ఇతర రాష్ట్రాలకు వలసపోయారు. ఇది మూడు తరాల వారిని హింసపెట్టిన వలస పాలకుల 27వ తప్పు. 2014 తర్వాత తెలంగాణ పాలనలో మార్పు వచ్చింది. ఇప్పుడు వలస బస్సులు ఆగిపోయాయి. 28. నిజాం రాజులు ప్రజలకు అత్యవసరమైన వ్యవసాయం పట్ల ఎంత శ్రద్ధ తీసుకున్నారంటే 1867 నాటికే ఏటా బడ్జెట్‌లో రూ.2 లక్షలు నీటిపారుదల రంగానికి కేటాయించేవారు.


# వావ్..ఫ్యూచర్ లీడర్స్ మీరే–ఏపీ సీఎం చంద్రహాసం

**-నవ.జాత శిశువులతో ఏపీ సీఎం చంద్రహాసం**

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ' పిల్లల్ని కనండి. ఒకరు ఇద్దరు కాదు.. ఇంకా కనండి. ఎంత మందిని కంటే అంత పెద్ద రాష్టంగా ఏపీ ఎదుగుతుంది' , అని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఏపీలో నవ దంపతులను కోరుతున్నారు. నిజమే.. ఒకప్పుడు ఒకరు లేదా ఇద్దరు నినాదముంటే.. గత మూడు దశాబ్ధాలుగా ఇంటికి ఒకరు చాలు అనే స్థితి ఏర్పడింది. తాజాగా చైనా సైతం తన జనాభా తగ్గుదలను తట్టుకోలేక పోతోంది. వృద్ధుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో.. ఆందోళన చెందుతుంది. భవిష్యత్తు పై విజన్ ఉన్న సీఎం.. తాజాగా పిల్లల్ని కనమంటున్నారు. నాయకుల్ని కనమంటున్నారు. ఈ రోజు వినుకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల వార్డులో పర్యటించిన సీఎం ముఖంలో ఇదే భావం



కనిపించింది.ఆసుపత్రి కాన్పుల వార్డులో నాగేశ్వరి, నేత్రావతి అనే బాలింతల వద్దకు వెళ్లారు. వారికి జన్మించిన నవజాత శిశువులను ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడారు. తల్లీబిడ్డల ఆరోగ్యం గురించి ఆరా తీశారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com